శ్రీరస్తు.

రాజయోగసారము.

ప్రథమప్రకరణము.

శ్రీగణనాథు నాశ్రితపరిపాలు
నాగమసంవేద్యు నాధారసదను
ననిశంబుఁ గీర్తించి యతిభక్తిమెఱయ
ననువుగఁ దఱికుండహరిని మహాను
భావుని భవ్యరూపాంచితు నెంచి
పావనమూర్తిని బరమపావనుని
వేదాంతవేద్యుని విశ్వతోముఖుని
నాదవినోదిని నలినలోచనుని
నాదినారాయణు ననిశంబు మదిని
మోదంబుతో మర్మమును దగుత్రోవ
యందుంచి యచలతత్వార్థంబుసరణిఁ
బొందించి భావించి పుణ్యప్రయుక్త
ఘనత నొసంగు గంగాయమునలకు
ననుపొందుమధ్యయా నాడికాగ్రమునఁ

జెలువారు ఘనమేరుశిఖరంబునందు
లలిని విజ్ఞప్తికళామాత్రుఁ డగుచుఁ
బరుఁ డౌచు వెల్గు సుబ్రహ్మణ్యగురుని
చరణరేణుచయంబు సారెసారెకును
శిరమున ధరియించి చిరభక్తిఁ బెంచి
పరమరహస్యంబు భావమం దుంచి
రహి మీఱ సోమేశ్వరస్వామిఁ దలఁచి
మహితముక్తిప్రదమార్గమునొందు
కొఱకు విద్యారణ్యగురుని భజించి
వఱల బ్రహ్మేంద్రులఁ బ్రస్తుతిచేసి
ఘనత మీఱ స్వయంప్రకాశులఁ దలఁచి
యనఘాత్ముఁ డగుసచ్చిదానందగురుని
కారణుం డగుమల్లికార్జునగురుని
ధీరుఁడౌ నవధూతదేశికోత్తముని
నచలితపరమహంసాఖ్యసద్గురుని
నచలభక్తుని బడబానలగురుని
నలరు సుజ్ఞానయోగానందగురుని
నిల ధన్యులై నజితేంద్రియగురునిఁ
గర మర్థిమై పరకాయప్రవేశ
గురుని నిత్యానందగురురాజచంద్రుఁ
డరయ నిరంజనుఁ డనుగురు మదిని
నిరతంబు వేఁడుచు నెమ్మిమై మిగులఁ

గాంచు బోధానందఘనుపదాబ్జంబు
అంచితభక్తిమై నాత్మయందుంచి
కుదురుగ మది నిల్పి గురుపరంపరను
పదమలహృదయనై సన్నుతిచేసి
సర్వయోగీంద్రులు సంతసింపంగ
నుర్వియం దీరాజయోగసారంబు
వజల నే ద్విపదకావ్యముగ రచించి
మొలుకయా హరి కియ్య నెడఁదఁ దలంచి
మున్నుగ నాచంవములు తేటగాఁగ
విన్నవించెద మీకు విశదంబుగాను
వినరయ్య కవులార విద్వాంసులార
వినరయ్య మీరెల్ల విమలాత్ములార
ఘనయతిప్రాసంగతుల నేనెఱుఁగఁ
వనర నాక్షేపింపఁ వల్వకుఁ డెలమి
శ్రీకరం డగునారసింహునికరుణ
నీకథాప్రారంభ మెసఁ జేసి తలర
మహితాత్ములార ధర్మాసక్తులార
మహామాధ్యుఁ డగుకర్దమప్రజాపతికి
ననుకూలవతి యగునాదేవహూతి
యనుసత్పతివ్రత కవనీతలాన
ననురాగయుక్తుఁడౌ నమ్మహాపుర్షుఁ
డెనసి పుత్రికలతా నింపుగఁ గాంచి

తనయులు లేక డెందమునఁ జింతించి
యనుపమంబైనఘోరాటవి కరిగి
పరమాత్ముఁ గూర్చి తపం బాచరించె
నరుదుగఁ బరమాత్ముఁ డమ్మహాత్మునకుఁ
బరఁగఁ బ్రత్యక్షమై పల్కె నిమ్మాడ్కి
వరమేమి నీకుఁ గావలె నని యడుగ
విని కర్దముఁడు చాల వేడ్కఁ బ్రార్థించి
యనియెఁ గృపాంబుధి యంబుజనయన
పరమాత్మ నీవు నా పట్టి గావలయు
వర మిదె చాలుఁ నేవర మొల్ల నింక
ననవుఁడు పరమాత్ముఁ డావరమిచ్చి
తనరార నంత నంతర్ధానుఁ డయ్యె
నావేళ కర్దముఁ డరిగి మోదముగ
దేవహూతిం గూడెఁ దిరముగ నంత
వెన్నుండు పరికించి వేడ్కతో వచ్చి
యున్నతుఁడై దేవహూతిగర్భమున
గరిమమై జనియించెఁ గపిలుఁ డనంగఁ
గరమర్థిఁ బెంపొంది ఘనుఁ డయ్యె నంతఁ
బూని కొన్నాళ్లకుఁ బుణ్యచారిత్రుఁ
డై నకర్దముఁడు నిజాత్మజుం జూచి
నావరపుత్రక నావంశతిలక
నీవు నాసుతుఁడవై నిజముగ నన్నుఁ

జెన్నులరంగఁ బ్రసిద్ధిచేసితివి
అన్న నాకోరిక లన్ని ఫలించె
న్యాయంబుఁ దప్పక యానందముగను
బోయెద నింకఁ దపోవనంబునకు
ననుచు సన్నుతిఁ జేసి యాక్షణంబునన
తనవధూమణికిఁ దాఁ దద్వివరంబు
నలరారఁ దెల్పిన నాదేవహూతి
పొలుపొందఁ బతిపదంబులయందు వ్రాలి
ప్రాని యిట్లనియెఁ దాఁ బుణ్యాత్మ యేను
మానసంబునుబట్టి మఱియొంటి నుండఁ
జాల నే నీవెంటఁ జనుదెంతు ననిన
నాలలితాంగికి నతఁ డిట్టులనియె
భామ నీ వీరీతిఁ బలుక నేమిటికిఁ
ప్రేమ నాయందున్నఁ బెక్కుధనంబు
నీకుమారుఁడు ధర్మనిపుణుండు గాన
నీకు జీవన్ముక్తి నిజముగ నొసఁగు
వనమున కీవు రావలసిన దేల
వనిత యిచ్చటన నీవ్రతము ఫలించు
నని యొప్పఁజెప్పి యాయతివను సుతుని
నొనరంగ వీడ్కొల్పి యుచితమార్గమున
వరతపోధనదసద్వనముందుఁ జేరి
పరమేశు నెద నుంచి ప్రార్థించుచుండె

నెమ్మి నాకపిలుఁడ నేకవత్సరము
లిమ్ముగ జనకుని యొస నాజ్ఞనుండి
పాయనిసంసారపథ మాత్మఁదలఁగ
మాయావిరహితుఁడై మౌనియై యంతఁ
గాననంబున కేగఁ గా దేవహూతి
యానందనుంజూచి యనియె నిమ్మాడ్కి
వరపుత్త్రి నీతండ్రి వాక్యంబు నేఁడు
సరవి మఱచితె నీస్వాంతమునందు
నానాఁడు నీతండ్రి యరిగెడు వేళ
నేను శోకింపఁగ నినుజూపి వగపు
నణఁచి కానకు నేఁగె నమ్మహామహుఁడు
గుణరత్న నిన్నుఁ గన్గొనుచు నేచింత
నెఱుఁగక యుండితి నిన్నాళ్లదనుక
మఱి నీ వదియు నొగి మది నెంచకుండ
జనకాజ్ఞ వదలి యిచ్చలవిడిగాను
నను విడనాడి కానకు నేగఁ దగునె
తల్లిదండ్రులు పరదైవంబు లంచు
నెల్లవా రనుచుండ నెఱుఁగవె నీవు 60
నీమదిలో నుండునీతి భావించి
యేమున్న మాటాడు మెల్ల నిల్కడగ
అన విని కపిలాఖ్యుఁ డల్లన నవ్వి
జననితల్లి నీక్షించి తా నిట్టు లనియె.

తల్లికిఁ గపిలుఁడు విరక్తిమార్గము బోధించుట.

ఏలకో జనని నీ కీపామరంబు
చాలించు మిది వట్టిజాలిజగాన
తలిదండ్రు లెవ్వారు తనయు లెవ్వారు
దెలియ బుద్బుదము లీదేహంబు లెపుడు
కాయ మస్థిర మని కడఁ గానలేక
పాయక సంసారబద్ధులై మమత
వదలక కామ్యార్థవాంఛితు లగుచు
మదమత్తు లగుచు దుర్మార్గంబునొంది
మదిలోన నుబ్బి కామక్రోధలోభ
మదమోహమచ్చరా ల్లాటికిఁ బెంచి
సంపద గల్గితే సామర్థ్య మంచు
సొం పగుతుచ్ఛమా సుఖమును గోరి
కామాంధులై తమగతి గానలేక
భామలవలలోనఁ బడి లేవలేక
తఱుగని యీషణాత్రయవార్ధిలోన
మఱిమఱి మునుఁగుచు మమత రెట్టింప
నాలుబిడ్డల కనియర్థంబు గూర్చి
కాలంబు నూరక గడుపుచు నుండి
యంతకాలము వచ్చినప్పుడు యముని
చింతఁ జేయుచు హింసచేఁ గంది గుంది
కూపంబు లోఁబడి కొన్నాళ్ల కఠిన

పాపాత్ము లగుచుం బ్రపంచంబునందుఁ
బుట్టుచు గిట్టుచుఁ బొరలుచుండెదరు
ఇట్టిపుట్టులు చావు లెన్నంగ వశమె
యన దేవహూతి నిజాత్మజుంజూచి
యనియెఁ గుమార! యీ యవనీతలానఁ
బట్టుగ నిరతంబు బహురూపపటిమె
నిట్టిపిండోత్పత్తి యెట్లగు ననిన
విని కపిలుండు సద్వినయంబు మెఱయ
జననితో నిట్లనె సంతసంపడఁగ.

పిండోత్పత్తిలక్షణము.

విను మింక దల్లి తద్వృత్తాంత మీవు
తనరంగ నన్నమదంబును మించి
సతిపతు లిద్దఱు సంతసం బలర
రతి సల్పఁగా ననురాగంబు మించి
నెలవుగ శుక్లశోణితములు రెండు
కలసి యేకంబుగ గర్భమందుండి 80
నెఱి నది యైదింట నీటిబుగ్గౌను
పఱిదగ గట్టియౌఁ బదిదినంబులకు
నమరి పదేనింట నండమైయుండు
స్థిమితమై నెలనింట శిరమేర్పడును
బరగ నెలల్ రెంటఁ బదకరంబులును
సరవిగ నేర్పడు చందము దెలియ

నొనర నెలల్ మూఁట కుదరంబు గల్గు
ననబోడి నాల్గింట నడుము పార్శ్వంబు
లొందును బాదంబు లొందు నాపైని
బొందఁగ నాఱింటఁ బుట్టు నేత్రములు
పరపి నేడవనెల పరగ జీవుండు
పరఁగఁ బ్రవేశించుఁ బాయక యంద
పుఱియు నష్టమమాస మహిత తేజమును
బఱివగ విజ్ఞానపరఘనం బలరి
లలి ధాత్రిఁ బ్రసవకాలంబునువఱకు
మలమూత్రములఁ జిక్కి మఱి యాత్మఁ గుంది
కటకటా! నాపూర్వకర్మంబువలనఁ
బటుతరపాపకూపంబునం బడితి
పూర్వజన్మంబున బుద్ధిలేకుండ
గర్వించి సత్క్రియల్ గాంచకపోతి
సద్గురు నాశ్రయించంగఁ బోనైతి
సద్గతి నేను విచారింపనైతిఁ
బామరంబునఁ బడి పరభామినులను
గామించి యవివేకకలితుండనైతి
బాలబుద్ధులుచేతఁ బాతకం బనక
చాలఁ బెద్దలను దూషణము చేసితిని
తనువు లస్థిరములు ద్రవ్య మస్థిరము
లని యించుకేనియు నారయనైతిఁ

బెనుప్రేమ పెండ్లము బిడ్డలఁ జూచి
మనమున హర్షించి మత్తుఁడనైతి
గాన నీవిధ మగుకష్టకూపాన
నేను జిక్కితి నింక నెవ్వరు దిక్కు
ఈమూత్రమలకూప మే నింకఁ గడచి
భూమిపై వ్రాలిన బుద్ధి తెచ్చుకుని
పరమదేశికపదాబ్జంబుల వేఁడి
పరమైన నిర్వాణపదము నొందెదను
మఱచియుండను దొంటి మాయలోఁ బడను
మఱి యిప్పు డీమూత్రమలకూప మేను
ఎప్పుడు దాఁటెద నని యెంచుచుండ
నప్పుడు తొమ్మిది యగునెలల్ మించ 10)
ధరణిపైఁ బడఁగ నంతట విష్ణుమాయ
తఱచుగఁ గప్పినఁ దల్లడిల్లుచును
ఆవేళ శిశువయి యన్నియు మఱచి
కావున యేడ్పు యక్కడకుఁ దక్క మఱచి
మునుపటిజ్ఞానంబు మోసమై మించ
మునఁ బడి తనమలమూత్రాదులందుఁ
బొరలుచు దుర్బలంబున నుండఁగాను
గురుతుగ నట గాలి గుంతయుఁ ద్రవ్వి
కిసరులు కూనలు కిన్కసందులను
ముసరులు దగ్గులు ముట్టుదోషములు

నను భవించుచు వృద్ధి యై వయోధర్మ
మును మించి వచ్చినప్పుడు మత్తుఁ డగుచు
వసుధఁ బెండిలియాడి వరసుతసుతుల
నెసఁ గాంచి వారల నెలమిఁ బోషింప
భూవరులను వేఁడి పొల్పుగ ధనము
నేవగనైనఁ దా నెసఁ గూర్చి మించి
భూరిలోభము దారపుత్త్రాదుల నొఁగి
వారక గాచుచు వసుధఁ గట్టకడ
కడు వృద్ధదశ రాఁగఁ గాయంబువడఁక
దడవుచు మంచానఁ దగఁ జేరియుండి
చెవుడువట్టి మఱేమి చేయుట లేక
యెవరువచ్చినఁగాని యెఱుఁగకయుండి
ఆలుబిడ్డలఁ జూచి యకట నే వీండ్రఁ
బాలించువిధమును బరికింపనైతి
నని ప్రలాపించుచు నంతకాలమున
మొనసి వచ్చినయమముఖ్యసేవకులఁ
గనుఁగొని యఱచుచుఁ గనుల మూయంగ
వెనువెంట గొంపోయి విభునిడగ్గఱగ
నిలువఁజేయఁగఁ జూచి నెఱిఁ బాపములను
దెలియంగ నాశ్రాద్ధదేవుండు వడిగ
నడుగ లెక్కలు చూచి యాచిత్రగుప్తుఁ
డెలమిఁ జెప్పఁగ వెంట హింసచేయుఁ డన

భటు లట్లనేతు రెప్పటివలెఁ బుడమిఁ
నటఁ బుట్టవలయుఁ బాయక బంధుమిత్రు
లంత కాలంబున నయ్యొ యోయంచుఁ
జింతించుచుందురు [illegible]రి దగ్గఱఁగఁ
గావున జీవుని కఠినమార్గంబు
కానంగలేరు టక్కరిమాయవలన
తనువులఁ దామని దలఁచుచుందురు
తనువులోపల కర్మతతి విచారింప
నెత్తురు ప్రేవులు నిండుమాంసంబు
హత్తినయెముకలు నధికమౌ చీము
మొనసినచర్మంబు మూత్రంబు మలము
నెనసి దేహములోన నెసఁగుచు నుండు
నటువంటిఘుటములం దాకాంక్షఁ జేసి
కుటిలులై తమలోన గుఱిఁ గానలేరు
అన విని యాయింతి యాత్మజుం జూచి
యనియె నోతనయ మాయాప్రపంచంబు
నెవ్వరు గల్పించి రెఱిఁగింపు మనిన
నవ్వారిజాక్షికి నతఁ డిట్టులనియె.

విశ్వోత్పత్తిఘట్టము.

విలసితమైన యీవిశ్వమంతయును
గలిగినచందము క్రమముగ వినుము
నిత్యుండు నచలుండు నిర్వికారుండు

సత్యుండు సగుణుండు సర్వాత్మకుండు
ననెడుపరబ్రహ్మ మాదికాలమున
ఘనతరమై నిరాకారమై యుండె
నతనియందు ననాది యైనట్టిమాయ
యతఁడు గూడి వహించె నవ్యాకృసంజ్ఞ
నెలమి నచ్చోటఁ గల్గె హేమగర్భుండు
కలకంఠి యాహేమగర్భునియందుఁ
నలఁగక యట మహాతత్వంబు పుట్టె
నలరంగఁ గలిగె నహంకారమందు
నది మూఁడుభాగంబు లై వృద్ధిఁబొందె
ముదిత సత్వరజస్తమోభేదములను
బొందె సత్వమున నింపుగ జ్ఞాన మరయఁ
బొందుగ రాజసంబున నుద్భవించె
నలరార కర్మేంద్రియములు తామసను
వలనఁ దన్మాత్రంబు వరుసఁగఁ గల్గె
నందు శబ్దంబున నభ్రంబు వొడమె
నందు సదాశివుఁ డధినాథుఁ డయ్యె
మఱియును స్పర్శతన్మాత్రంబువలనఁ
గఱువలి గలిగె నక్కడ నీశ్వరుండు
నలరార నచ్చోటి కధికారి యయ్యెఁ
దలకొని యట రూపతన్మాత్రవలన
నొనర హుతాశనుఁ డుద్భవుం డయ్యె

ననిశంబు నిట్టిహుతాశనాకృతికిఁ
బరగ రుద్రుం డధిపతి యయ్యె నవల
సరవిని రసమున జల ముద్భవించె
హరి నాయకుం డయ్యె నమ్మరో వినుము
మఱియును గంధతన్మాత్రంబువలన 140
సముదయం బయ్యె విశ్వంభరయందుఁ
గమలసంభవుఁ డధికర్తయై నిల్చెఁ
బ్రకటితమైన యీపంచభూతముల
నొకటొక్కటిని రెండు నొనర భాగించి
యందందు నొక్కనిజాంశంబు నుంచి
యందందుఁ దక్కినయట్టియం దొకటి
కలకంఠి నాల్గేసిగా విభాగించి
కలయఁ బంచిననవి క్రమముగఁ బుడమిఁ
బంచీకృతం బయ్యెఁ బరికింపఁ దల్లి
యంచితంబుగ విను మది యెట్టులనినఁ
బొందుగ నాకాశమున నర్ధమయ్యె
నందు జ్ఞాతృత్వము నం దొగి నాల్గు
నగుభాగములఁ బవనాగ్నిజలముల
నొగిఁ గూడి మానసం బొగి బుద్ధి చిత్త
మును నహంకారంబు మొనసి వాతూల
మున నర్ధభాగంబు పుణ్యచరిత్ర
అరయ వ్యానం బయ్యె నటు నిల్చె నాల్గు

నిరవుగ భూమి వహ్ని జలంబు గగన
ములఁ గూడి యింతకు మూలంబు నగుచు
నల పంచభూతంబు లయ్యె నెంచఁగను
తల్లి హుతాశనార్థము చతుర్వయ్యె
నెల్లఁ దక్కినసాలు గెంచ భూనీర
మరుదంబరముల నర్ధంబుగఁ గూడి
యరయఁ ద్వక్ఛ్రోత్రజిహ్వాఘ్రాణములను
గలిగె నీ రర్ధభాగము రసంబయ్యె
నలినాక్షి తక్కినసాల్గు భూవహ్ని
మారుతాంబరముల మఱి గూడి వరుస
నారూప మాశబ్ద మాస్పరిశంబు
తనరార నోజ గంధంబయ్యె నట్లు
మొనసి యాభూమ్యర్థమున పాయువయ్యెఁ
తల్లిరో విను మొగిఁ దక్కినసాల్గు
నల్ల ధనంజయ యనిలాంబరముల
సారంబులై కూడి సల్పుక్రియలకు
నారూఢిహేతువు లైనట్టిగుహ్యా
హస్తవాక్పాదంబు లనువుగఁ గల్గి
విస్తరిల్లెను బంచవింశతిక్రమము.

పంచవింశతితత్త్వప్రకరణము.

వీనుల కింపుగ విను మొకపథము
పూని జెప్పెదఁ బంచభూతంబులకును
బలము సద్యోజాత వామదేవులును
బొలఁతి యఘోరతత్పురుషు లీశానుఁ 160
డనెడు పంచబ్రహ్మ లా బ్రహ్మ విష్ణుఁ
డును రుద్రుఁ డీశ్వరుఁ డొగి సదాశివుఁడు
పంచకర్త లనంగఁ బ్రఖ్యాతులైరి
యంచితమౌ మానసాదులు నైదు
రాణింపఁగాను బరాశక్తి యయ్యెఁ
బ్రాణాదివాయువు ల్పుట్టుగఁ జూడ
నాదిశక్తి యనంగ నమరె శ్రోత్రేంద్రి
యాదులు నైదయ్యె నలర విజ్ఞాన
మరయ నీభూమ్యాదు లైదుతత్త్వములు
సరవిగ నెంచ నిచ్ఛాశక్తి యయ్యెఁ
గ్రమముగ వాగాదికర్మేంద్రియములు
నమరఁ గ్రియాశక్తి యయ్యె నోతల్లి
అన్నియుఁ గూడి బ్రహ్మాండమై నిలిచె
నెన్నఁగ శ్రీజగదీశుఁడౌ శ్రీవి
రాజితుండును శ్రీవిరాట్పురుషరూప
మాజగదాకృతి కరయఁ బెంపారె

పాతాళలోకంబు పదమయ్యె నట్లు
ఖ్యాతిగ సత్యలోకంబు శీర్షంబు
లోకము లెల్ల నాలోకింప నాదు
శ్రీకరతన్వులై చెలఁగునోతల్లి
అనువొందు నిట్టిమహావిగ్రహునకుఁ
గొనకొని యన్నిదిక్కులు శ్రోత్ర మరయ
కొనరంగ వినుము వాయువు త్వగింద్రియము
మొనయు నేత్రేంద్రియ మొప్ప భానుండు
పరఁగ భ్రూయుగ్మంబు బ్రహ్మపదంబు
చిరతరవరుణుండు జిహ్వేంద్రియంబు
వెలియ నాశికము నశ్వినిదేవతులును
వలనొప్ప వహ్నిగ వాగింద్రియంబు
తెలియ బాహువు లెల్ల దేవతాధిపుఁడు
తలఁగకుండును భాగతత్వంబు లరయఁ
బరగ నుపేంద్రుండు పాదేంద్రియంబు
పరికింపఁగా బ్రజాపతియు గుహ్యంబు
వలనొప్ప మృత్యుదేవత యగునంబు
కలువపువ్వులచెలికాఁడు మనంబు
మతి బ్రహ్మదేవుండు మహనీయచిత్త
మతులితక్షేత్రజ్ఞుఁ డనఁబడుచుండు
ననుపమాహంకారుఁ డగురుద్రమూర్తి

తనర జ్ఞాతృత్వ మంతఃకరణంబు
సరవిగ జీవునిచంద మీమీఁదఁ
బరగఁ జెప్పెద విను బ్రాకటంబుగను
అలరు ఘటాకాశ మం దొప్పుగాను
గలిగినజలములోఁ గన్పట్టు నభము
గతి సాక్షియం దున్న గ్రాలెడుబుద్ధి
ప్రతిబింబితం బైనబ్రహ్మ మీరీతి
జీవుఁడ నను భ్రాంతిచేఁ జిక్కి మించి
సావధానక్రియాశక్తినిఁ గూడి
రూఢియై తనస్వస్వరూపంబు మఱచి
మూఢుఁ డై షడ్వర్గములకు లోఁబడుచుఁ
దులవయై మానసాదులచేతఁ జిక్కి
కలుషాత్ముఁ డై తన్ను గానక భ్రమసి
భిన్నభావములచేఁ బెక్కుదేహములు
పన్నుగ ధరియించి పరవశత్వమున
స్త్రీలు పుర్షు లటంచుఁ జెడుగుభేదముల
వాలాయముగఁ జిక్కి వాంఛతోఁ దగిలి
వారును వీరును వార మే మనుచు
భారంబుగను నహంభావ మూహించి
జీవభ్రమములచేఁ జెడి పలుమాఱు
చావు పుట్టువు గల్గి జడుఁ డాయె నిప్పు

డెప్పు డైనను జీవుఁ డిదియెల్ల విడచి
యొప్పుఁగ విజ్ఞానయుక్తినిఁ గూడి 150
తన్ను దాఁ దెలిసిన ధన్యునిఁ జేరి
సన్నుగ నతనిచే బ్రహ్మంబు దెలిసి
కామాదిశత్రుల ఖండించివైచి
యామూక సకలేంద్రియాల జయించి
నిటలభాగంబున నిలచి శోధించి
ఘటము బయల్జేసి కడఁగాంచె నేని
యతఁడ పరబ్రహ్మ మతఁడ స్వయంభు
వతఁడ మహావిష్ణు వతఁడ శివుండు
అతనికి వేఱలే దనుచు బోధింప
నతనికి ట్లనివల్కె నాదేవహూతి
మలమూత్రరక్త దుర్మాంసంబు చీము
గలిగిన దుర్గంధకాయంబులందు
నిరవుగ నాబ్రహ్మ మేరీతి నుండు
సరవి నాకెఱిఁగింపు సదయాత్మ యనఁగఁ
గపిలుఁ డాతల్లిని గరిమనుఁ జూచి
యపు డిట్లు వచియించె నమ్మరో యనుచు
ఇది సోమనాథ విశ్వేశుని పేర
పదవాక్య భవ్యసుబ్రహ్మణ్యయోగి
చరణాంబుజాతషట్చరణాయమాన
పరిపూర్ణ నిత్యసద్భావనిమగ్న

మానస యగు వేంక మాంబికారచిత
మైనట్టి రాజయోగామృతసార
మం దెన్నఁగాఁ బ్రథమాఖ్యప్రకరణ
మొందు శ్రీతరిగొండపురిధాముఁ డైన
వీరనృసింహాఖ్యుఁడు వెలయఁ గైకొనియె
ధారుణి నాచంద్రతారార్కముగను.

ప్రథమప్రకరణము సంపూర్ణము.

శ్రీరస్తు.

రాజయోగసారము

ద్వితీయప్రకరణము.

శ్రీకరానందవశీకరంబైన
ప్రాకటభక్తిమై భావమంతయును
వినుము నీ వత్యంతవేడ్కనో తల్లి
కనఁగ సుగంధదుర్గంధముల్ రెండు
ననుపమపరమాత్మఁ డంటి రెంటికిని
దనరారఁగాను మేధ్యామేధ్యములను
బ్రతిఫలింపదె భాను భాసురకిరణ
గతిగ సంవ్యాప్తంబుగాఁ దనరార
నతనికి నేమంటు నర్కునిభాతి
అతులితంబుగ నాత్మ కంట దేమియును
మతిమంతులకు నట్లు మలినంబు లేదు
క్షితి నీవిధంబును జెలఁగి చూడంగఁ
గటిలత్వరహిత మెక్కువగాఁగ నిట్టి
ఘటములోనివిధంబు క్రమముగ వినుము
సలలితపంచవింశతితత్వములను

బొలుపొందు స్థూలాఖ్య పుణ్యచరిత్ర
కాయంబులో సప్తకమలంబు లుండుఁ
బాయక వానిని బరఁగఁ జెప్పెదను
దొలుత నాధారమ న్దోయజాతంబు
సలలితమా రహస్యస్థానమందు
గొనకొని నాల్గురేకులపీతవర్ణ
మును వశషసలను ముఖ్యాక్షరములు
ననువుగ భూముద్ర నమరుచు నుండు
నెనసి యచ్చటను గంగేశ్వరుఁ డుండు
నలరఁగ విను దాని కావలివిధము
దలకొని యంగుళద్వయముమీఁదటను
ధీరత మీఱ స్వాధిష్ఠానజలజ
మాఱురేకులతోడ నమరు శ్వేతముగ
నది బభమయరలా యనువర్ణములను
అది పక్షిముద్రయం చనఁ దగి మఱియు
జలజాతభవుఁడు నిశ్చలత నుండు నొగి
నలఘుప్రకాశుఁ డై యమ్మరో వినుము
మొనసి యష్టాంగుళములమీఁదఁ దనరి
యనువుగ మణిపూరకాఖ్యంబు వెలుగు
నెఱి ఱేకులును బది నీలవర్ణంబు
వఱల డాదిఫకారవర్ణము ల్గల్గి
యనువర్ణము ల్గల్గి యాపీఠముద్ర

యొనరంగ వెన్నుఁ డం దొప్పుచు నుండు
పడియంగుళములకుఁ బైన నాహతము
హృదయప్రదేశమందిరముగ నుండు
భానువి ద్వాదశపత్రము ల్గలిగి
హేమవర్ణంబున నింపొందు నందు
నఖిలవాక్యావళి కాస్పదం బగుచు
కఖగఘఙలు చఛాఖ్యలు జఝఞటఠలును
ననువొందఁగా టఠా యనులింగముద్ర
దనరారు రుద్రుఁ డాస్థానాధిపతియు
నావల మఱి ద్వాదశాంగుళములను
ధావళ్యరుచి విశుద్ధంబు పదాఱు
దళములై, అఆలు దానికి వర్ణ
ములు నగునది మత్స్యముద్ర జీవుండు
అందుండు మఱి ద్వాదశాంగుళములను
బొందుగ భ్రూమధ్యమున దళద్వయము
అందుఁ బావకదీప్తి యలరుచు నుండు
నందు హంసలు రెండు నమరుచు నుండు
ధరణిఁ బ్రకాశముద్ర యనంగ నదియ
పరమాత్ముఁ డచ్చట ప్రభువై వెలుంగు
నందుకు నవల సహస్రారమందుఁ
గ్రందుగ నుండు హకారసకార
బీజద్వయం బాత్మబిందువుఁ గూడి

తేజరిల్లుచు నుండు దేదీప్యముగను
గగనముద్రయు నదె గన్గొనఁ దల్లి
సగుణనిర్గుణరూప సచ్చిదానంద
గురురాజచంద్రుఁడు గొల్వారుచుండు
సరవి నన్నిటికిఁ దా సాక్షియై యుండు
పనివడి విను మంబ ప్రాణానిలంబు
మొనసి యాహృత్పద్మమున నిల్చియుండు
తఱుచైనపవనుఁ డాధారచక్రమున
విరివిగ నేవేళ విహరింపుచుండు
అలసమానుఁడు నాభియందు నవ్యానుఁ
డలరి సర్వాంగంబులందుఁ దానుండు
గళమున రోమసంఘంబులయందుఁ
దొలఁగక నాగ వాతూలంబు మఱియు
ననఘ లలాటమం దాకూర్మపవనుఁ
డనువొంద ఘ్రాణమం దాకుకురుండు
కంటిపై నుండును ఘనదేవదత్తుఁ
డంట నారంధ్రమం దాధనంజయుఁడు
అనుదశవాయువు లంగములందు
మొనసి తత్తత్కార్యములు సల్పుచుండు
లలిని యిళాపింగళలు సుషుమ్నయును
నలరార నాధారమందుండి వచ్చి
మొనసి యాజ్ఞాచక్రమున మూఁడుఁ గూడి

సీ. యమవొందఁగా మఱి యంతట నిలుచుఁ
దనర సుషుమ్న మంతట నిల్వ కరిగి
ఘనతగఁ గ్రమముగఁ గ్రాలుచు నుండి
సరవిగ ఘనసహస్రారంబు సేరి
గురుతరంబుగ నందు గోప్యమై యుండు
దేహమధ్యంబునఁ దిరుగు జీవుండు
సోహం బటంచు సంశోభితంబుగను
మొనసి యహోరాత్రములను జపంబు
నొనరంగ నిరువదియొక్క వేయాఱు
నూఱును జేసి యనూనంబు గాఁగ
నాఱు నూ ఱాదిగణాధీశునకును
ఆఱువే లా బ్రహ్మ కాఱ్వేలు హరికి
నాఱువే లారుద్రుఁ డను దైవమునకు
వేయి సదాశివ విభవమూర్తికిని
వేయి యయ్యాత్మకు వేయి గుర్వుకును
వాసిగ దినమును వరుస నర్పణము
చేసినఁగాని యాజీవుండు మగుడి
భాసురమతి నిట్టిభావంబుగాను
శ్రీసద్గురుని మేటిరీతి నీలాగు
కాశిగయాప్రయాగలు నంద యుండు
దేశికుఁ డటుమహాదేవుఁ డై యుండు
పోఁడిమి మీరఁ బెంపొందుచు మధ్య

నాడి సహస్రారనాళమై యుండు
నదియ సరస్వతి యదె పరంజ్యోతి
యదె యూర్ధ్వకుండలి యదె సుధాధార
యదె భూతతతి హేతు వదె తటిద్వల్లి
యదె చిద్విలాసంబు నదె పరమంబు
ఇటువంటిసుధ దేహి కెస నంటనీక
కుటిలమార్గత నధగకుండలి పొంచి
పటుశక్తి నమృతంబు పానంబు చేయ
నిటువంటికీలకం బెఱుఁగక దేహి
కాయమే నని యహంకారి యై యాత్మ
నాయకుఁ గనలేక నానావిధాల
ముక్తి నొందెద నని ముందు గానకయ
శక్తిచేఁ గర్మముల్ సల్పుచు నెపుడు
కాశికిఁ బోయి చక్కఁగ గంగలోన
నాశగ మునిఁగినయప్పుడ తనకు
నంటువోవు నె మోక్ష మబ్బు నె తల్లి
తొంటిపాపము వోయి దొరకు నెసుఖము. 60

జీవన్ముక్తివిచారఘట్టము.

అని యిటువల్కిన నాదేవహూతి
తనసుతు నీక్షించి తగ నిట్టు లనియె
పావనచరిత జీవన్ముక్తి నరుని
కేవిధంబునఁ గల్గు నెఱిఁగింపు మనిన

జనయిత్రిఁ జూచి యాసత్కుమారుండు
మనమున హర్షించి మాత కిట్లనియె
వినవమ్మ జనని యీవిశ్వంబునందు
మనుజులు వేఱ కర్మంబులు విడచి
తను దాను దెలిసినధన్యునిఁ జేరి
పనివడి ద్వాదశాబ్దములు శుశ్రూషఁ
జేసి మెప్పింపఁగ శ్రీగురుమూర్తి
భాసురంబుగ వారిభక్తికి మెచ్చి
యసదృశసిద్ధాసనాసీనుఁ జేసి
భసితంబు తమఫాలభాగాల నుంచి
వారితత్పూర్వపువ్రాలెల్లఁ దీసి
భూరికృపవ్రాలు పొందుగ వ్రాసి
జడియకుఁ డని వారిజడుపెల్లఁ దీర్చి
కడువేడ్క రాజయోగప్రకారంబు
సాంగముగను జెప్పి సాధుపథంబు
శృంగాటకంబునఁ జేరి చూడుఁ డని
గురుమూర్తి యపుడు మక్కువ మీఱ శిష్యుఁ
డరుదుగఁ దనమానసాబ్జమం దుంచి
పరమార్థసరణి సద్భావంబు మీఱఁ
బరమామృతధ్యానపరవశత్వమున
మనసు సహస్రారమధ్యమం దుంచి
మొనసి తా నపుడు షణ్ముఖి యనుముద్ర

యందుఁ జూడంగ నందంతఁ గన్పట్టు
నందున లీనమై యంధకారంబు
బంధురంబై జీవపరమాత్ములకును
సంధాన మొనగూడుసమయంబు రాగఁ
బ్రణవమందపరోక్షభావానుగతిని
ఘణఘణత్కారమై గగనమార్గాన
మొఱయుచు నుండుఁ ద్రిమూర్తిస్వరూప
పరమార్థ మని దాని భావింపవలయుఁ
బంచనగంబు లేర్పడఁ గానవచ్చు
నంచితంబుగ నందు నరయంగ శుభము
గొనకొనఁ గాత్మెఱుంగులు పుష్పవృష్టి
యును తరంగములు మయూరపింఛములు
సలలితవిమలనక్షత్రముల్ దీప
కళికలు రవిచంద్రకళలు శోభిల్లు
వింతగ నప్పుడు వెల్గులోపలను
సంతసింపుచు నుండు సద్గురూక్తముగఁ
బూనియుండిన పూర్వబోధను జెంది
జ్ఞానాంజనము దృఢజ్ఞానానఁ జూచి
కపటప్రపంచాంధకారంబు వాసి
యపుడు స్థావరజంగమాకృతు లెల్ల
మొనసి భూమి నడంచి మున్నీట ముంచి
యనలంబులో వేల్చి యనలంబుఁ జేర్చి

యనలంబు నాకాశమందునఁ గూర్చి
ఘన మగు శూన్యమార్గంబున నిలిచి
తఱచగ హంకారతత్వము ల్మీఱి
నరసి మహాతత్వ మతివేగ దాఁటి
శ్రీమహితానందసీమనుఁ జేరి
యామోద మలరి దృశ్యావళు ల్మఱచి
సలలితానందుఁడై శాంతి వహించి
వెలిలోను లోలోను వెలయునుగాని
తెలివిఁ దానని చూచు దివ్యశాంతునకుఁ
దొలఁగుకర్మంబు పెండ్రోవను జేరు
నిట్టిజీవన్ముక్తి యెంతఁ జూచినను
బట్టుగఁ బరగఁ దపంబు చేసినను
కాశిగయాప్రయాగలనైన లేదు
దేశదేశంబులు దిరిగిన లేదు
వెలయు సంసారము ల్విడిచిన లేదు
బలు క్షుత్పిపాసాలు వట్టిన లేదు
శిలల బొమ్మల పూజ చేసిన లేదు
తలఁప దిగంబరత్వములలో లేదు
జడలు దాల్చిన లేదు సర్వకాలంబు
నడవులు దిరిగిన నలసిన లేదు
స్నానదానసకామజపముల లేదు
మౌనంబులను లేదు మాటల లేదు

వితరణంబుల లేదు విద్యల లేదు
వ్రతములలో లేదు క్రతువుల లేదు
మతములలో లేదు మహిమలో లేదు
సతతంబు నన్నియు సల్పువారలకు
నలరంగ దివ్యస్వర్గాదిభోగములు
గలిగి యాపుణ్యముల్ కడ ముట్టఁగాను
సమసినప్పుడ చాల జన్మంబు లెత్తి
శ్రమములు పడుచుండు సరవిగ నెపుడు
గనుక స్వర్గాదిభోగము లిచ్ఛయింప
కను మనశ్శుద్ధి చక్కఁగఁ జేసి పరము
సద్గతిగాను విచారించి యపుడు
సద్గురుచే వేదసారంబు దెలిసి
మమతను విడి కూటమార్గంబు చేరి
అమలసాంఖ్యము తారకామనస్కములఁ
గలిగిన యనుభవక్రమములం దెలసి
సలలిత శివయోగసచ్చిదానంద
వైరాగ్యసుఖకేళివార్ధిలో మునిఁగి
వైరాగ్యసంపద వఱలుచుండంగ
నవధూతభావుఁడై యాత్మను జెంది
ప్రవిమలజ్ఞానంబు ప్రబలుచుండంగఁ
దానను నహమును దగ్ధంబు చేసి
తానను దానై యుండు తత్త్వంబు దెలిసి

నిగమాంతవేత్తయై నిలిచినవాఁడు
మఁగు డిందురాఁడు జన్మము నెత్తఁబోఁడు
మఱికొంద ఱీమహామహిమఁ గానకయ
గురు నెఱుంగక కర్మగురుచెంతఁ జేరి
గాథకుఁ జిక్కి దుష్కర్మమార్గమున
సాధనంబుగ యోగసరణులఁ దెలిసి
యలమట వాసనాభ్యాసము ల్చేసి
చలమున బాహ్యలక్ష్యములు చూపుచును
కూలంకషములోనిగుఱిఁ గానలేక
లాలితంబుగ మంత్రలయహఠయోగ
ఫలములం గోరుచుం బామరు లగుచు
జలబుద్బుదమువంటి జన్మంబులకును
సిద్ధులం గోరి ప్రసిద్ధమై యోగ
సిద్ధాంతమందు సుస్థిరమతి లేక
అగణితవిషయసుఖాసక్తి మీఱఁ
దగ మణిమంత్రసిద్ధక్రియల్ నేర్చి
మఱి పామరులకెల్ల మహిమలం జూపి
తిరిగెడువార లీ దేహవాసనలు
పీడఁగ నేరరు వేదాంతమందుఁ
గూడ నేరరు వట్టికుంభనగాని
వరముక్తిఁ బొందెడువాఁడు త్రికూట
మరయఁగ నిష్ఠమైనందునఁ జెంది

నెలవుగ నా త్రివేణీసంగమమున
జలకంబు లాడి విశ్రాంతివహించి
వెలిప్రపంచంబును విడిచి యాలోన
నిలిచి చూచెడితెల్వి నే నని నిజము
నరసిన బ్రహ్మవిద్యాధురంధరులు
దొరఁకొని కాయసిద్ధులు గోరఁబోరు
నూరక సంసారయుక్తులై యుండి
ధారాళముగఁ దమ్ముఁ దాము చూచుకొని
జలజపత్రంబులో జలముచందాన
నలరి సంసారమునం దంట కెప్పు
డుండుధన్యులు సిద్ధయోగులు గాక
ఖండవిద్యలు నేర్చి గర్వంబు మించి
స్తంభనమోహనోచ్చాటనమంత్ర
జృంభణంబులు సూపి చెలఁగెడువారు
పవనయోగము నేర్చి పటుయుక్తిఁ బెంచి
యవిరళంబుగఁ దటాకాంతరమంబు
మహిమఁ జూపుటకుఁ బద్మాసనంబునను
సహజంబుగా నుండి జనుల మెప్పించి
బద్ధులై యంతకుఁ బరమైన యోగ
సిద్ధాంత మెఱుఁగక చెడిపోవువారు
కడుపునిండఁగ నుదకంబును బీల్చి
కడుపున మలమెల్లఁ గడగి శోధించి

యిది యాత్మసిద్ధి యహా నని నిశ్చయించి
ముదమంది తమలోన ముఱిసెడువారు
వాయుధారణసేసి వసుధఁ గొన్నాళ్లొ
కాయంబు వేయేండ్లు కాపాడువారు 130
ఆత్మానుభవులుగ నరసి వీక్షించి
యాత్మను గాంచిన యవధూతమూర్తి
ఆల నభోమధ్య కుంభాకృతిగాను
వెలిలోను వెల్గుచు విషయశూన్యముగ
జలరాశిగతకలశంబుచందానఁ
బొలుపొంద వెలిలోను పూర్ణమై యుండి
అంతముఁ దాఁ గాక యంతఁ దా నగుచు
సంతతానందాబ్ధిచంద్రుఁడై యున్న
యతఁడె యోగీశ్వరుఁ డతఁడె ధర్మాత్ముఁ
డతఁడె పరాత్పరుం డతఁడె సద్గురుఁడు
ఇటువంటి గురుతత్త్వ మెఱుఁగక నీవు
మటుమాయగాఁ జిక్కి మై నీడవలెను
తనవారు పెఱవారు తగుపాటిబంధు
లనియెడుభ్రమలు సత్యంబుగ నమ్మి
ననుఁజూచి నీవు కానకు నేగఁదగునె?
యని పల్కితివి మాయ ననుసరణగను
భాసురమతి నిట్టి భావంబు విడచు
నీసుతుఁడనుగాను నెఱివినుతల్లి

నానాఁడు కర్దముం డత్యుగ్రతపము
పూనిచేయుటఁజేసి పుత్రుఁడ నైతిఁ
గాన నే నీసొమ్ము గాను నిక్కముగ
మానసంబును నిది మఱచిపో తల్లి
సుతుఁ డని నన్నిఁకఁ జూడకు మమ్మ
అతలాదిలోకంబు లన్నియు నేను
పంచభూతము లేను బ్రణవంబు నేను
బంచకోశం బేను బరతత్వ మేను
గణుతింప సోమ భాస్కర వహ్ను లేను
అణువు మహత్తు లే నఖిలంబు లేను
సగుణభావంబున సర్వమందుండి
యగణితవిభవంబు లనుభవించుచును
పరమైన నిర్గుణభావంబు నొంది
సరవి నంతటికిని సాక్షి నై యుందు
జనయిత్రి నాయంద జగములు నుండు
మొనసి నానాలోకముల నుందు నేను
అలదర్పణంబులో నాననాబ్జంబు
చెలువొందఁ బ్రతిఫలించినచందమునను
నాయందు జగములు నానావిధముల
మాయగ నీరీతి మలయుచు నుండు
నటుగాన ముకురమందా ప్రతిబింబ
మెటువలె దబ్బరో యెఱిఁగి చూచినను

నటువలె నాయందు నఖిలలోకములు
మటుమాయగా నుండు మైనీడవోలె
నగణితమైన విశ్వాకృతి యగుచుఁ
దగిలియుం దగలక తనరెడువాఁడఁ
గాని నిక్కంబు చక్కఁగ విచారింప
నేన కర్తయు భోక్త నేన బ్రహ్మంబు
అని స్వస్వరూపంబు నప్పుడు చూపఁ
దనయుఁడు గాఁ డని తద్దయు నెంచి
కడుదురాశలు మాని కడుభక్తిఁ బూని
కొడుకు నావేళ సద్గురునిగ నెంచి
పావనచారిత్ర పరమపవిత్ర
నీవంటిధన్యుండు నీవంటిసుకృతుఁ
డేవిధమున నాకు నెస సుతుఁ డైతి?
దేవ జీవన్ముక్తి దిరముగ నీయు
మింతియ చాలు మతేమియు నొల్ల
నంతయు విడచితి నయ్య నీ దయను
ఏ నొల్ల భాగ్యంబు నే నొల్ల పదవి
నే నొల్ల సంసార మే నొల్ల నెల్ల
నీలీలఁ దెలియక యే యిన్నినాళ్లు
కాలంబు నూరక గడపుచు నుంటి 160

సకలలోకాతీత సత్యమా తత్వ
మింక నైన నుపదేశ మీవయ్య దేవ
అన విని కపిలుఁ డయ్యంబ కిట్లనియె
జనని నీ వత్యంతసద్గుణవతివి
కావున నీరీతిగా బ్రహ్మవిద్య
కావలె నంటివి గలుగదా నీకు
నని యిట్టు పల్కి సిద్ధాసనమందు
దనతల్లి నునిచి యత్తఱి లలాటమునఁ
జెలువుగ విభూతిచేఁ జుక్క పెట్టి
మలినంబుఁ బోఁ ద్రోసి మస్తక మంటి
బోధింపఁ దొడఁగె నాపుణ్యసాధ్వి కొగి
సాధురక్షకుఁడు నిశ్చలత నిట్లనియె
నోయమ్మ నీవింక నొగి నిశ్చలముగ
మాయాప్రపంచంబు మానసమందు
మఱచి నిశ్శాయవై మామాట నుండు
మిరవుగఁ బరమార్థ మేర్పఱించెదను
దేవ నీ విప్పుడు దేహంబు గావు
నీ వింద్రియంబులు నిజముగఁ గావు
నీవు స్త్రీయును గావు నీవు నపుంస
భావంబు గావు గొప్పగఁ బుర్షరూప 170

ధారివి గావు నిం దలఁప వృక్ష పశు
ధారివి గావు సత్యంబును వఱల
భావనాతీత సద్బ్రహ్మంబు నీవు
నీవ యఖండంబు నీ వవ్యయంబు
నీవ ప్రకాశను నీవ బ్రహ్మంబు
భావింప నిను నీవు పరగ నెఱుంగు
కనిపించువస్తు వెక్కడనైన లేదు
అని యిట్లు పల్కిన నాయింతి సుతుని
గనుఁగొని పల్కెఁ జక్కనియుక్తి మెఱయ
విను మని యాతఁడె వెన్నుని కెలమి
నేను బ్రహ్మంబు నై నిర్వికల్పంబు
గా నుండఁగానె యాకరణి నిద్రయును
ఆహారమును గల్గు నట్లుండు టేమి
మోహమో విచిత్రమై యున్నది దీని
భావంబు దెల్పు తప్పకు మన్న నతఁడు
దేవహూతికి నిట్లు దెలుపఁగఁ దొడఁగె
ఇది సోమనాథవిశ్వేశుని పేర
పదవాక్యభవ్యసుబ్రహ్మణ్యయోగి
చరణాంబుజాత షట్చరణాయమాన
పరిపూర్ణనిత్యసద్భావనిమగ్న

మానస యగు వేంకమాంబికారచిత
మైనట్టి రాజయోగామృతసార
మం బెన్నఁగా ద్వితీయప్రకరణము
పొందుగఁ దఱికుండపురిధాముఁ డైన
వీరనృసింహుండు వేడ్క గైకొనియె
ధారణి నాచంద్రతారార్కముగను.

ద్వితీయప్రకరణము సంపూర్ణము.

శ్రీ రస్తు.

రాజయోగసారము

తృతీయప్రకరణము.

శ్రీ రాజయోగసుస్థిరమహామహిమ
సారమై వెలుఁగు ముజ్జగములయందు
హరిణాక్షి నీ విప్పు డడిగినప్రశ్న
సరవిమై విను మది సంతసంబుగను
ఘనతరమోహదుఃఖంబులు రెండు
తనరారఁగా మనోధర్మంబు లరయ
బలము లై తగుక్షుత్పిపాసలు రెండు
నలప్రాణధర్మంబు లనఁబడుచుండు
మర్మంబు విను జన్మమరణము ల్దేహ
ధర్మంబు లనఁబడు తల్లిరో వినుము
ఇదియ షడూర్ము లై యెల్లకాలంబు
గదలక యాత్మను గలసిన ట్లుండు
నాయాత్మ కొక్కటి నంట దూహింప
నాయాత్మ సాన్నిధ్య మందు సంతతము.

పంచవింశతిప్రకరణములు.

గగనంబు శ్రోత్రమై గగనసంబంధ
మగుచున్న శబ్దంబు నాలింపుచుండు

అనిలంబు త్వక్కులై యనిలసంబంధ
మనఁదగుస్పర్శ మెయ్యనన్నైనఁ దెలియు
ననలంబు చక్షులై యనిలసంబంధ
మననొప్పు రూపంబు నరుఁడుగఁ జూచు
జలము జిహ్వాయజలసంబంధ మగుచు
విలసిల్లు రసమును వింతగఁ గ్రోలు
జగతియ ఘ్రాణమై జగతిసంబంధ
మగుచున్న గంధంబు నగునిద్ర దనరి
వరుసగఁ బలుకును వాగింద్రియంబు
చరియింపుచుండును జరణేంద్రియంబు
పొరిదిగ నిచ్చి పుచ్చుకొను హస్తములు
సరవిగఁ బాయుపస్థలు రెంటివలన
జలమలంబులను విసర్జించుఁ దల్లి
నిలయంబులై యుండు నెటె నెందుకైన
మనసున సంశయ మానుము జనని
తనర నేమైనఁ జిత్తము విచారించు
నన్నియు నేను నే నని యహంకార
మున్న తత్వంబు నుప్పొంగుచు నుండు
నంతఃకరణరూప మగుచు జ్ఞాతృత్వ
మంతటఁ దా నెప్పు డమరుచు నుండు
మొనసి ప్రాణాపానములు సంతసంబు
జనని యుచ్ఛ్వాసనిశ్వాసరూపములు

నలినమిత్రామిత్రనాడులలోన
నలరఁ జరించు సోహం సోహ మంచు
నడియ జపాఖ్య మహామంత్రసంజ్ఞ
యదె జీవపరమున కైక్యంబు దెల్పు
నకుటిల మా హృదయాంతరస్థలిని
నొకయష్టదళపద్మ మొనరుచు నుండు
నాలోన హంసదీపాకృతి యగుచుఁ
దాలిమి మా నష్టదళములమీఁదఁ
గరువలి చలనంబు గల్గినకతనఁ
బరిశోభితంబుగఁ బ్రసరించుచుండు
నొక్కొక్కదళమున నొక్కొక్కచింత
తక్కక గల్గుఁ దద్ధర్మంబులెల్ల
వరుసఁగ దెల్పెద వారక తల్లి
సురరాజదళమున సుకృతంబుచింత
బలువహ్నిదళమున భక్షించుచింత
అల యమభాగమందలి పాపచింత
సరవి నైఋతిని దోషము లెన్నుచింత
నెఱి వరుణునిదిశ నిద్రించుచింత
చాలవాయువుదిశసంచారచింత
యాలోన ధనదుని యలధర్మచింత
వఱల నీశాన్యాన వైరాగ్యచింత
పరవిగ నాజ్యోతి జలజమధ్యమున

బన్నుగ నిల్చినఁ బరమార్థచింత
యొన్నెన్ని చందంబు లీశరీరమున
ఖండవృత్తులుగఁ బ్రకాశించుచుండు
దండిగ నీవది దగ నేమిగావు
ఆవేళఁ జెప్పినయట్టిచందమునఁ
బావన మగుపరబ్రహ్మంబు నీవు
గగన మద్ధములోనఁ గన్పట్టుకరణి
నగణితంబుగ బ్రహ్మా మాబుద్ధియందు
బ్రతిఫలింపుచుఁ జిదభ్యాసాఖ్య నమరె
నతఁడు జీవుఁ డనంగ నలరారె వినుము
అలరార నాజీవుఁ డాననాబ్జమున
వెలసి జాగ్రతయందు విఖ్యాతి నమరి
స్థూలాభిమాని యై సొంపుగ విషయ
జాలంబులం గ్రీడ సల్పుచు నుండు
తనరఁ గంఠమునందుఁ దైజసాఖ్యమున
ననువుగ సూక్ష్మదేహము నావరించి
యంతరింద్రియముల ననుసరించుకొని
వింతవింతగ స్వప్నవిభవంబు గాంచి
తదనంతరమున రుద్రగ్రంధిఁ జొచ్చి
పదిలంబుగా నందుఁ బ్రజ్ఞాఖ్య నలరి
కారణదేహంబు గైకొని యచట
ధీరుఁడై యంతరింద్రియముల నడఁచి

తైజఁగార నట సుషుప్తిని జెంది యవల
సురుచిరమైన విష్ణుగ్రంథిఁ జొచ్చి
ఘనమహాకారణాంగంబు ధరించి
యనువుగ నచట తుర్యాఖ్య వహించి
మఱియు నందుండి బ్రహ్మగ్రంథిఁ జొచ్చి
పరవిఁ దుర్యాతీతసంజ్ఞ వహించి
క్రమముగ నాధారకమలంబు చేరి
అమర నచ్చట పరమానంద మేమొ
కరమర్థి క్షణముండి క్రమ్మరం దిరిగి
పరగున సామపంచకమును గూడి
మొనసి యాజ్ఞాచక్రమున నిల్చియుండు
వనజాప్తుఁ డుదయించి వచ్చినజనులు
మురసి తత్తత్కార్యములు సల్పుపగిది
పరయ భ్రూమధ్యమం దాత్మభాస్కరుఁడు
నిలిచి యుండినవేళ నిఖిలేంద్రియంబు
నలరారఁ దమపను లన్ని గావించి
యవల సుషుప్తియం దనుదినం బడఁగు
నవియెల్ల నీవు పాయక విను మమ్మ
అనువొంద నివియ నీవైనసుషుప్తి
నను నిత్య మొందకు నశ్వరం బగుచు
నీకు నాశము లేదు నిత్యం బటంచుఁ
బ్రాకటంబుగ శ్రుతు ల్పల్కుచు నుండు

కావున విలయ మక్కడ నీకుఁ గలదె?
యీవిధ మింద్రియావస్థల నైన
భావమెల్లను తేటపఱచెద వినుము
సావధానంబుగఁ జక్కఁగ నిపుడు
ఎపుడు నీదేహంబు నెఱిఁగెడు తెల్వి
యెపుడు సుషుప్తి తా నెందును బోయె
సహజంబుగా దాని సరవి నెట్లనిన
నహ మనియెడుభావ మాసుప్తిలోను
లయ మైనవేళ నీ లాలితజ్ఞప్తి
జయముగ నచట నే సాక్షియై యుండు
ఇది లేక యుండిన నింతలో నెలమి
నిదుర మేల్కని లేచి నే నింతతడవు
పొలువొందఁగా నిద్రఁ బోయితి నంచుఁ
దెలియువా రెవ్వ రా తెల్వియు గాక
యానిర్గుణజ్ఞప్తి యందుండఁగానె
పూని యహంకృతి పొడము గ్రమ్మరనె
యానిర్గుణజ్ఞప్తి యట లేకయున్నఁ
బూని దానికి నిదె పోకడై యుండు
మందమై దేహంబు మఱచు టేమనిన
నం దహంకృతిక లేక యానిర్గుణాత్మ
తాను దానై యుండు తన్మయత్వమునఁ
గాన నహంకృతికరణి సంతతికి

సమర కారణ మయ్యె నాయహంకృతికి
సమలాత్మ కారణ మని చెప్పఁబడును
ఆరీతి యెట్లన్న నయ్యహంకార
మారయ సుప్తియం దణఁగినయప్పు
డుండు వెలుంగుచు నుండును జ్ఞప్తి
యుండఁగ గద మఱి యొకకొంతప్రొద్దు
గనినవిస్మృట నైన గ్రక్కున లేచి
గను నీప్రపంచసంగతు లాత్మ నిచట
నుండక యున్నను నూహింపరాదు
ఖండితంబుగ సర్వకారణ మాత్మ
ఆయహంకృతి హేతు వఖిలకృత్యములు
నాయహంకృతి శూన్య మైనవేళలను
సత్యాత్మ కీప్రపంచక్రియల్ లేవు
నిత్యమై శుద్ధమై నిర్వికారమునఁ
దాను దానై తాను తనలోన వెలుఁగు
గాన నాత్మయ నిర్వికారనిర్గుణము
ఇల స్వయంజ్యోతియై యిది ప్రకాశించె
లలిఁ దలంపంగఁ గాలత్రయంబునకు
ఆరయావస్థాత్రయమునకు దేహ
కారణాలకు మూలకారణం బగుచు
సుక్షేత్రనయనాగ్రసుషిరాంతరమున
నక్షయం బై పరమామృతనిత్య

పరిపూర్ణమై పరబ్రహ్మమై విమల
తరమై పరాత్పరతత్వమై భేద
రహితమై యమితమై రమ్యమై చూడ
సహజమై యచలమై శాంతమై యొనర
సదమలవేదాంతసారమై మఱియు
నిదురకు మొదలుగ నిర్మలంబైన
తెలివికిం దుదయైన దేదీప్య మగుచు
సలలిత మై సర్వసాక్షి యై దనరి
గణనాధికానందకారియు నగుచు
నణువుకు నణువైన యనవరతంబు
నామహత్తుకు మహత్తై రెంటికన్న
తా మించి పరమసత్తామాత్ర మగుచు ౮౦
వెలిలోను శూన్యమై వెలిలోను నంది
వెలిలోను గాకయ వెలుఁగుచు నుండు
అది నీవుగాఁ జూచి యానంద మొందు
మదియెట్లనే నౌను నని యంటివేని
అద్దంబులోఁ జొచ్చినటువంటి గగన
మద్దంబు భిన్నమైనప్పుడు తనకుఁ
గారణమైన నాకాశానఁ గలయు
నారీతిగా బుద్ధి యణఁగినపిదప
పరికించి జీవుఁ డన్పంచవింశకుఁడు
అరయఁగ షడ్వింశకాభిధానంబు

కలిగిన యాబ్రహ్మకళయంద గలయు
నెలనాగ భావింపు మిది సౌఖ్యసరణి
నిది శాస్త్రములచేత నెఱిఁగినంతటనె
పోదలేదుసంశయంబులు వీడరాదు
వరశక్తి సుజ్ఞాన వైరాగ్యసరణి
నరయుచు నీయోగ మనవరతంబు
మననంబు చేసి సమ్మత మొందవలయు
మననంబు సేయక మఱి యుండిరేని
యామనంబున నింద్రియాదులఁ గూడి
కామాదిశత్రువర్గము నాశ్రయించు
కావున మదిఁ జక్కఁగం బట్టి నిలుప
గావలె నిల్ప కెక్కుడి దీ మననంబు
తారకయోగావధాని యైనట్టి
ధీరుఁడు దాని నిందింపఁగ నేర్చు
నని యిట్లు పలుకఁగ నాచంద్రవదన
తనయుని జూచి సంతస మార ననియె.

తారకలక్షణము.

ఓతండ్రి తారకయోగలక్షణము
ఖ్యాతిగఁ జెప్పి న న్నడతేర్చు మనఁగ
నానంద మంది మహామహుండు గని
పూని యిమ్మెయి నొగి బోధింపఁ దొడఁగెఁ
గ్రమముగ సకలయోగంబులయందుఁ

విమలమై శ్రేష్ఠమై వెలయు తారకము
వినవమ్మ యిది రెండువిధములై యుండు
నొనర పూర్వాపరయోగంబు లనఁగ
నమర నచ్చట పూర్వ మగుతారకంబు
క్రమముగ రాజయోగం బపరంబు
గరిమమై పూర్వయోగము తొల్త వినుము
చిరముగ నెల్ల మూర్తిమయంబు నగుచు
భాసురలీల రూపగుణంబు లైన
యాసోమసూర్యబింబాంతరాళమునఁ
దళతళవెలిఁగెడు తారకలోన
నెలవుగ నొనఁగూర్చి నిటలంబు చేర్చి
యొక్కింత భ్రూయుగం బొనరంగఁ బైకి
నిక్కించి నడిమింట నిల్చి చూచినను
అచట నాత్మప్రత్యయంబు లావేళ
ప్రచురంబులై తోఁచు బహువిధంబులను
అవి చూచుచును మనం బట్టట్టు పోక
యవిరళప్రజ్ఞతో నచట నిల్చుచును
మన మట్లు నిల్చిన మారుతం బపుడు
పనివడి తాఁ బట్టువడియుండు నచట
పొసఁగ మారుతమనంబులు గూడి యున్న
నసదృశం బగుబుద్ధి కప్పు డేకాగ్ర
భావంబు కల్గు నాభావంబు సగుణ

భావంబు లెల్ల తప్పకచూచుచుండు
నాచూపు ప్రత్యయం బభ్యాససరణి
చూచుచుండఁగ నందు సుచిదంబురాశి
యందు దృశ్యంబులు నడఁగి యున్నిటికిఁ
జెందినయెఱుక తా శేషించి యుండు
మొనసి ధ్యాతధ్యానములు లేక యుండు
వినరాక యిమ్ముగ వెల్గుచు నుండు
నది యమనస్కాఖ్య మగువరయోగ
మదియ దానికిఁ బరం బైనది లేదు
క్రమముగ సకలయోగవిధానములకు
రమణీయమై తాన రాజగుచుండు
కావున రాజయోగం బనుపేర
పావనమై గోప్య భావమై యుండు
మురువుమీరఁ ద్రికూటమునకుఁ బూర్వానఁ
బరికింప నొప్పును బావనానలము
దానిపై భూమ్యాది తత్వంబు లైదు
పూనిన వర్ణము ల్బొలుపొందు చుండు
వానిగ్గులో నుండు ననలమండలము
దానిలోపల నుండు తరణిమండలము
మఱి దానిలోఁ జంద్రమండల ముండు
నరుదుగ దానిలో నంకురం బొకటి
అదియు భవ్యాకారమై చెల్వుమీర

నది బీజ మై యుండు నఖిలంబులకును
అచటఁ బ్రవర్తించు నఖిలదృశ్యములు
ప్రచురంబుగాఁ బరాత్పరవస్తు వరయఁ
ఘనత రావోజ్యోతిగతిని రేపవలు
మొనసి యంతర్బాహ్యముల వెల్గుచుండు 120
నారయ నుపనిషదర్థసూచకము
వేఱు చిత్తము లేక విన దృఢంబుగను
అలరార నీలతోయదమధ్యమందు
వెలుఁగు విద్యుల్లేఖవిధమున మఱియు
సురచిరనీవారశూకంబు పగిది
నరయ నీలచ్ఛాయ నలరుచు మఱియుఁ
జెలువంద పావకశిఖదానినడుమ
బలముగ వ్యాపించి పరమాత్మ యుండు
నిది బ్రహ్మ మిదె శివుం డిదియ విష్ణుండు
నదియ దేవేంద్రుండు నదియ యక్షరము
అదియుపో పరమంబు నదియే స్వరాట్టు
నదియ సత్తామాత్ర మని యార్యజనులు
తఱచుగ దైవభేదంబు లెన్నుదురు
పరతత్త్వమున భేదభావంబు లేదు
నామరూపంబు లెన్నఁగ వేఱులైన
హేమంబునకు భేద మెందైనఁ గలదె?
ఆరీతి వెల్గు నాయాత్మఁ జూచుటకు

సారమై యుండును శాంభవిముద్ర
వలనొప్ప క్షులయ గావలె నెట్టులనిన
నరుల పాడ్యమిదృష్టి యమవసదృష్టి 130
అల పౌర్ణమిదృష్టి యనెడుసంజ్ఞలను
విలసిల్లుచును మూఁడు విధములై యుండు
నరగ నీమూఁటిలోపల తొలి రెంటిఁ
బరిహరింపుచు మహాప్రజ్ఞ దీపింప
నరవి మూఁడవచూపు సాధింపవలయు
నరయ నేర్పున లక్ష్యమనువెలదృష్టి
కలిగి రెప్పలపాటు కలగకుండినను
విలసిత మగుశాంభవీముద్ర యగును
ఈముద్ర ధరియించి యేకాగ్రమతిని
యామద్వయము చూడ నపుడుమానసము
కరువలి క్షీరోదకన్యాయ మగుచుఁ
బరువడిఁ గూడి లోపల నిల్చియుండు
నొనరంగ నందులో నొకటి చలించి
చన రెండవదియు నాసరణిదీపింప
నా రెంటి నొకచోట నమరంగఁ గూర్చి
సారంబు తనర నిశ్చలత వహించి
నిర్వికల్పసమాధి నిలచిన నదియ
సర్వంబు గనుఁగొను సత్పథం బరయ
రాజయోగంబు విరాజమానంబు

నైజమా సచ్చిదానందపదంబు
పాటించి బుద్ధి నీభావంబునందు
నాటించు మని పల్కు నందను జూచి
నాతండ్రి సచ్చిదానందలక్షణము
ఖ్యాతిగఁ దెల్పిన న్గరుణించు మనిన
జనని వీక్షించి విశ్వాసంబుతోడ
మునిరాజచంద్రుండు మొనసి యిట్లనియె
నలినాక్షి సచ్చిదానందప్రభావ
మెలమితో నిపుడు నీ కెఱిఁగింతు వినుము
లలి నొప్పుచున్న నీలజ్యోతిలోన
విలసిత చిద్బిందు వెలుఁగుచునుండు
సరసమై యచ్చట స్ఫటికతేజంబు
చిరమైన యాపరశివకళై యుండు
జనని యాశివకళ సత్తన నొప్పు
ననఘ చిద్బిందుచిత్తనఁగఁ బెంపొందు
నది రెండు గలయుట యానంద మగుచు
వివరంబుగాఁ దత్త్వవిదు లెఱుంగుదురు
ఒనరంగ నదియు నింకొకరీతిగాను
వినుము చెప్పెద దానివేడ్క నోతల్లి
కనుఁగొన నీసర్వకామరూపములు
ననువుగ సచ్చిదానందంబు గలదు
ఈరూపనామంబు లెసలారుచున్న

నల యస్తిభాతిప్రియములు భావింప
సత్తులింగ మనంగ సహజమై యుండు
చిత్తన నంగంబు చెలువంబు మీఱు
నీరెండు నొక్కటి యేయై నదృశ్య
కారణమై విశ్వగర్భమై వెలుఁగు
నలఘునాదము లింగ మనఁగఁ బెంపొందు
నల బిందు వగుచును నమరు నారెండు
ఘనత సాంఖ్యంబైన కళ యగునదియ
వెను వగునాదంబు బిందుకళయన
నీమూఁటి కాధార మేస్థాన మనిన
కోమల మైన త్రికూటస్థలమున
లలితమై యొప్పునీలచ్ఛాయవలెను
పొలుపొందునట్టి మాపోజ్యోతినడుమ
విలసితచిద్బిందు వెలుఁగుచు నుండు
నలర నాబిందులోన లఘునాదంబు
పలుకుచు నుండును బరమార్థమైన
కళనాదబిందుసంకలితమై యుండు
అదె మూలప్రకృతియు నదె దేవహూతి
పవిలంబుగాను భావింపవ తత్పదములు
అసిపదభావ మింకలర తేటగను
పొసగఁ జెప్పెద విను బొంపిరివోవ
తనరంగఁ ద్వంపదార్థము జీవుఁ డనఁగ

విను తత్పదార్థంబు విమలచిదాత్మ
ఈ రెంటి కైక్యంబ యొస నసిపదము
సారోక్తిగా నీవు సరణి భావింపు
మదె తత్వ మదె భావ మదె నిరాలంబ
మది సర్వసాక్షి నీ వదియ తలంప
నలరఁగ నీచంద మనవరతంబు
తలఁపుచు నుండు నంతర్లక్ష్యమందు
వెలుపల లోపల వెలిని యానదుము
పొలుపొంద వెలుఁగు నాపోజ్యోతియందు
నిదుర జెందినరీతి నిల్చితివేని
యదియ యంతర్లక్ష్య మని చెప్పఁబడును
అది మహాకాశచిదాకాశ మనఁగఁ
బొదలు చిదంబరం బొనరంగ వినుము
తనరార నీనభా:ధారము చేసి
రొనరంగ నొకటితో నొక్కటిగూర్చి
యగణితం బైనచిదంబరస్థలిని
తగ నిల్వ నదియ యాంతర్లక్ష్య మగును
జనని నీమనము నిశ్చల మైనదనుక
మొనసి యంతర్లక్ష్యముద్ర యేమరకు
మది యేమఱిన నిర్జరాదుల కైన
మది సంశయంబులు మానవు దల్ప
కావున నీవిద్య క్రమము దప్పకయ

కైవల్యచిన్మాత్రకళయందు బుద్ధి
నాటించి సచ్చిదానందపదంబు
పాటించి నీవని భావింపుచుండు
తెలిసిన తెల్వియుం దెలియని మఱపు
తెలియ కానందదాబ్ధిఁ దేలి యుండినది
బ్రహ్మసాక్షాత్కారపద మని తెలియు
బ్రహ్మానుభవ మందె పట్టుగ నిల్పు
మెఱుక నీ వనుచు నీ వెఱఁగినవెన్క
వఱల నీదేహంబు వాసనల్మగుడ
కలిగిన నది బంధకము గాదు నీకు
వల నొప్ప సాదృశ్యవాక్యంబు వినుము
చెలువొంద ముత్యపుఁజిప్పలో వ్రాలి
సలిలంబు ముత్యమై సరవిఁ జిప్పనొగి
తొల్లిటివలె నీలతోయమై పోవు
తల్లి నీ వారీతి ధన్యత నొందు
నీయాత్మ నీవయై నిల్చినవెన్క
మాయ నిన్నంటునే మాయ యేదనిన
నిన్నుఁ గానక తన్వె నీ వన భ్రమసి
యున్నాళ్లు పరమార్థ మెఱుఁగకయున్న
ఇదియపో మాయ యిం కెయ్యది గాదు
మది నెన్న నొకరూపు మాయకు లేదు
అదియ నిర్వచనీయ మదియనిగాదు

అది గల్గి లేనిది యదియయవిద్య
యదియెట్లు జని యుంచు నది యెట్టు లడఁగు
నది తేటపఱచు మనంగ నిట్లనియె
పరిశుద్ధమైన నభంబు వీక్షింప
సొరిది నీలచ్ఛాయ చూపట్టునటుల
నిర్మలమై వెల్గు నిర్గుణమందుఁ
గర్మంబు గర్మగఁ గల్గినమాయ
యొండెండఁ జూచిన యేకమై పొంది
యుండి యంచును జూడ నుండును మాయ
యొందు లేదని చూడ నెటు లేదు మాయ
యందునీలత్వమాకాశంబు నందు
నెటువలె దబ్బరో యెఱుకతోఁ జూడ
నటువలెనే దబ్బరై యుండు మాయ 190
యిదివరదాక ని న్నెనసినమాయ
మదితోడ నీమాయ మాయమై పోయె
మాయలోపల మాయ మహనీయమాయ
యీయఖండజ్ఞప్తి యెఱుఁగనిమాయ
యిటువంటిపరమార్థ మిద్ధాత్రిలోన
కుటిలచిత్తులకు సద్గురుదూషకులకు
నత్యంతవిషయేంద్రియాసక్తులకును
సత్య మూహింపని సంశయాత్ములకు
భీతాత్ములకు మిత్రభేదనాదులకు

నీతిశూన్యులకును నిర్దయాత్ములకు
కోపంబు గల యహంకారచిత్తులకుఁ
గామకర్మాసక్తి గల్గువారలకు
నుపదేశ మిచ్చిన నూరక లేని
విపరీతసంశయవితతులు చెలఁగు
గాన ధృఢజ్ఞానకలితులు గారు
గాననీసద్విద్య గావలె నంచు
నడిగి నప్పుడనిశ్చితార్థుఁ డటంచు
నెపఁబాయకే విద్య యియ్యఁగరాదు
ఈవిద్య కర్హుఁ డిం కెవఁ డంటివేని
పావనవైరాగ్యపద్ధతు లెఱిఁగి
తలఁగక మొదటి సాధనచతుష్టయము
చెలఁగ కభ్యాసంబు చేసినవాఁడు
శమదమాదులు గల్గి సద్గురుపాద
కమలంబులే గతి గా నమ్మువాఁడు
కనులముందఱ పరాంగన నిల్చియున్న
తను గన్నతల్లిగఁ దలఁచినవాఁడు
పరులవిత్తము లగుపడిన వీక్షించి
పరగునఁ దనకేలు చాఁచనివాఁడు
ఎక్కడి సంసార మెక్కడఁ గల్గు
నెక్కడ నణఁగు నే నెవ్వఁ డటంచుఁ
దనుదాన వెదకుచుం దనమనంబునను

పని బూని యీశ్వరార్పణముచేయుచును
విగతసంకల్పుఁడై విహితకర్మములు
తగ సల్పుచును భూతదయగలవాఁడు
సంతతంబును యదృచ్ఛాలాభమునకు
సంతసింపుచు సాధుజనులతో మైత్రి
శాంతవర్తనముచే సల్పెడువాఁడు
శాంతవేత్తల నొక్కసారి వంచించి
యది దెల్పు మిది దెల్పు మని త్వరపడక
సదమలుఁడై ధర్మ మనవరతంబు 210
కారణగురుమూర్తిఁ గన్గొన్న లోన
సారెకు మెలఁగుచు సామి యింకేమి
శరణంబు లేదు మీచరణద్వయంబ
శరణంబు నాకు నిశ్చయముగా ననుచుఁ
బదరి తా నడుగక భక్తి యేమఱక
చెదఱక శుశ్రూష చేసెడువాఁడు
అవనిలో విద్యకు నర్హుఁడై యుండు
నవలసంశయములు నన్నియుం దీరు
నిటువంటిసద్విద్య నెఱుఁగనేరకయు
మటుమాయచేఁ జిక్కి మదమత్తులైన
ఘోరాత్మకులువారు గొఱ్ఱెలు గాక
నారి కెక్కడిది జీవన్ముక్తిసుఖము
అందందుఁ బాపతిర్యగ్జంతుతతుల

యందు జనింపుచు నడఁగుచు నుండు
పాలుపొందనటుకొంత పుణ్యావేశంబు
కలిగి యామనుజుఁడుగాఁ బుట్టి యపుడ
కనవచ్చు మోక్ష మేగతినైన నిపుడు
గనలేనివానికిఁ గల్గునే యవల
నిపు డిట్టి సుజ్ఞాన మెఱుఁగనివారు
చపలాత్ములై మఱి జన్మజన్మమున
పాపంబు చేసి తత్పారంబు లేని
కూపాన మఱి మునుంగుచుఁ దేలుచుందు
రిటువంటిసంసార మెసలారుచుండి
పటువిరక్తిని దోసి పరమాత్ముఁ డైన
కారణగురు చేరి కడతేరినట్టి
ధీరమానసుఁ డాదిదేవుఁ డై నిల్చి
పన్నుగఁ దనఘటప్రారబ్ధమునను
ఎన్నిదినంబు లిం కీధరయందు
విహరింపుచుండును విశ్వ మంతయును
మహిమ మీర వినోదమాత్రుఁ డై చూచుఁ
దలఁపున విధినిషేదము లెంచఁబోఁడు
చెలఁగి తా నొకరిని సేవించఁబోఁడు
భేదవాదులతోడ బిట్టుగఁ దర్క-
వాదము లాడఁడు వదఱ డెప్పుడును
ఎందుఁ జూచినఁ గాని యెఱుఁగనివాని

చందంబుతోఁ గడు సాత్వికుఁ డగును
నతులప్రకాశుఁడై యానంద మొందు
నతఁ డిల నవధూత యనిపించుకొనును
విలసితముగ బ్రహ్మవేత్తలక్షణము
తెలిపెద విను మింకఁ దెలుఁగునోతల్లి 230
గురుకటాక్షంబున గుఱియందు భ్రమసి
గురుతరసంసారగోష్ఠియందుండు
నమలుఁడై లౌకిక మనుసరించుకొని
యమరంగ శత్రుమిత్రాదుల బ్రహ్మ
భావంబుగాఁ గని పరమతత్త్వైక్య
భావుఁడై యెపుడు నిర్భరచిత్తుఁ డగుచు
వాసి నింద్రియముల వ్యాపారములను
జేసి యడంగును సిద్ధం బటంచు
పరమాత్మ తా నను భావ మేమనక
యరుదుగ సంసారి యగు నొకవేళ
నుప్పొంగి యోగియై యుండు నొక్కతఱి
నెప్పు డెట్లుండుట నెఱుఁగంగరాదు
ఘనమైన రాజయోగప్రకారమునఁ
దనయభీష్టముగ స్వతంత్రుఁడై మఱలు
జల మంటనట్టియీ సరణి దీపించు
నలరు దేహంబున నబ్జపత్త్రమునఁ
దనరంగ జలమునఁ దా నంట దెపుడు

మనుజులు కొంద రా మహిమఁ గానకయు
సంసారియై మనచందంబు నుండి
హంసస్వరూపు డెట్లగును వీఁ డంచు
దూషించుచుందురు సోదరి యారీతి
దూషించువారికిఁ దొలఁగక యోగి
చేసినదుష్క్రియ ల్చేరు నాక్షణమ
వాసిగఁ గొంద ఱా వరయోగియందు
నిలుకడగా భక్తి నిల్పి సంతతము
వెలయుఁ దద్గుణములు వినిపించు చున్న
వారికి నాయోగి వాంఛలు లేక
ధీరుఁడై చేసినదివ్యపుణ్యములు
చేరుచు నుండుఁ బ్రసిద్ధంబుగాను
సారెకి లోకానుసారంబుకొఱకు
నిర్మలుఁ డగుయోగినేర్పునం జేయు
కర్మముల్ రెండుభాగంబులై పోవు
నతనికి సిరెండు నంట దూహింప
నతఁడు నిర్విషయుఁడై యానందమొందు
అల తొలియవధూత యాబ్రహ్మవేత్త
పొలుపొందుసమయము పొందుచుండునొగి
అతఁడు విరక్తుఁడై యడవిలో నున్న
నితఁడు సంసారియై యింటిలోనున్న
నెక్కువ తక్కువ లెన్నంగరాదు

బలుమారు కొందఱు పల్కుచుందురు
దానికి వృత్తి సంతతమును గల్గు
గాన నావృత్తి యఖండప్రవాహ
రూప మౌ నది యాత్మ రూపంబు గాదు
కాపట్యరహిత నిక్కంబుగ వినుము
ఆనందమయకోశ మట పంచకంబు
దానికి నభిమాని తనర మాయావి
పరగంగ సైంధవో పాధిచే నతఁడు
కర మొప్పుజగములు గల్పించు నడఁచు
ధరశుద్ధసత్వప్రధాన మైనదియె
యిరవొంద మాయను నెసలారఁ దల్లి
మాయావి యరయ బ్రహ్మం బనుయుక్తి
పాయక కొందఱు పల్కుచుందురు
వనజాస్య యద్వైతవాదులమాట
కనుమతింపక మిథ్య యని తలంచుదురు
అతఁ డీశ్వరుండు విశ్వైకకారణుఁడు
అతులితమాయావి యైన దెట్లనినఁ
బూని చెప్పెద నది పొందుగఁ దెలియు
భూనభోతోయదముల జలబిందు 28
మొగి సదాంతర్బాహ్యముల ప్రతిఫలిత
మగుచున్న యిటువంటియాకాశ మటుల
అలఘుమహాబింబ మాత్ముఁడై తనరి

వల నొప్పగాను సర్వజ్ఞత్వముఖ్య
విలసితగుణగణాన్వితుఁ డైనకతన
నలినలోచన సగుణబ్రహ్మ యనఁగ
నటియింపు చుండు నానావిధంబులను
నటు గాన నిర్గుణ మని చెప్పరాదు
మఱి తల్లి విను మన్నమయకోశ మమరఁ
గర మర్థి నీస్థూలకాయమై యొప్పె
నవ్వలకోశత్రయంబు భావింప
నవ్వల సూక్ష్మాంగ మలరారు చూడ
అలఘుపంచమకోశ మయ్యెఁ గారణము
తలఁప మాయారూపు తను వయ్యె నట్లు
ఆమాయ నాత్మజ్ఞు లందు లే దండ్రు
వామాక్షి సంశయవారితంబుగను
పరఁగఁ జిత్తమును నభస్థలమైన
సురుచిరం బాశ్రయ శుద్ధవిజ్ఞాన
పటిమచే నైశ్వర్యభావంబు నొందు
నట భ్రాంతిచేఁ గల్గినటువంటిమాయ
సకలాశ్రయబ్రహ్మ సంవిత్తుచేత
నకలంకముగ నష్ట మౌక్షణంబునను
జననిబుద్ధాబుద్ధజను లిందుఁ గొంద
ఱనుమతింపక యుందు రాయుక్తి వినుము
అలరంగ రజితాని కలభిన్నధర్మ

ములు గల్గి యాభాసమును గల్గె నంచు
తొలినుండి భిన్నసత్తులు గావు విశ్వ
ములకుఁ బరబ్రహ్మ మనియెడువాఁడు
ధరణీస్థలిని వేదతత్త్వండుఁగాని
పరగ మూఢుం డట్లు భావింపఁ గలఁడె?
అటువలె నిశ్చయం బందె నీమనము
నిటులైన విశ్వ మేదెసఁ దలంపంగ
మదిలోనఁ దన కనుమానంబు కొంత
కదిసి యున్నందున కల్గె నవ్వేళ
జనని యివ్వలపుచ్చ సద్బ్రహ్మ మనఁగ
ననువొందఁ బంచకోశాతీత మయ్యె
నది యసత్యం బన్న ననృతంబు వెలయు
నదియ నీవును నేను నఖిలవిశ్వంబు
సచ్చిదానందాబ్ధి సంపూర్ణ మగుచు
నెచ్చక తగ్గక యేకమై యుండు
నది మనం బందెఁ దదన్యభావమున
విదితంబుగాఁ జూచి విశ్వంబు మఱువు
మది యెట్లనిన నీసమాధానమతిని
ముద మొప్ప వినుము నే మొనసి చెప్పెదను
పని బూని వామగుల్ఫమున నాధార
వనజంబు పీడించి వామేతరంబు
వామాంకతలమున పైపుగ నిడిన

యామహానియముక్తాసన మాయె
నియ్యాసనంబున నేకచిత్తమున
నెయ్యంబుతో నిల్చి నిక్కించి నడుము
దృష్టి నాసాగ్రానఁ దిరముగ నుంచి
యష్టమదంబుల నడఁచి పిమ్మటను
ఘటపటాదులమాయగాఁ జూచి యచట
ఘటిత మైనది సత్తుగాఁ గనుంగొనుము
ఆసత్తు విస్ఫురణాకార మగుచు
భాసురచిత్తుగఁ బ్రబలుటఁ దెలిసి
రహిస్థూలసూక్ష్మగారణముల వెలుఁగు
సహజవస్తువు నేకసరణిగఁ గాంచి
అరయ ననే కోర్వి యండకోశములు
వరుస నావరణతత్త్వముల నన్నిటిని 310
హెచ్చుగ నోతల్లి యెలరార వినుము
సచ్చిదైక్యంబుగ సమరసింపుచును
అస్తిభాతులచేత నడఁచి వైచుచును
వస్తుమాత్రం బెల్ల నారూప మంచు
నారూప మెంచ స్వయంజ్యోతి యేక
మారూపి సరణిచే నాత్మగాఁ గనిన
నాయాత్మ నాదిమధ్యాంతము ల్దొలఁగి
మాయావిరహితమై మదిభేద ముడుగు
నప్పుడు ఘనసచ్చిదానందపూర్ణ

మొప్పుగ నీవగుదుర్వి లోకముల
కరమర్థి నపుడు జగద్వ్యాపనముల
దొరకొని మనమందుఁ దోఁచినగాని
హస్తిభాతులచేత నాత్మగాఁ గనుచు
నిస్తరంగం బైన నీరధిపగిది
కల లేనినిద్దురగతిని భేదంబు
తొలఁగి సంపూర్ణమై తుర్యమా నంచు
నిర్వికల్పంబున నిశ్చలత్వమున
సర్వ మఖండమై సత్యమై నిత్య
శుద్ధబుద్ధవిముక్తి సొంపొంది పరమ
సిద్ధాంతసిద్ధమై చెలఁగుచునుండు 20
నోయమ్మ యచట నేనుండినయపుడ
నీయాత్మ నర్చించు నిశ్చయంబుగను
వలనొప్పఁ దెలియఁగ వలెనని యాత్మ
నలరార నర్చించు నట్టిచందంబు
క్రమముగఁ దెల్పె నుత్కంఠ దీపింప
నమలమానస యైన యా దేవహూతి
అలఘుత్వ మైనముక్తాసనమందు
నలువొందఁ గూర్చుండి నడుము నిక్కించి
మెడ దృఢంబుగ నిల్పి మిహిరాబ్జరిపుల
నడరంతఁ గూర్చి నాసాగ్రంబు చేర్చి
అనుపమసద్బోధ యనువహ్నిలోను

జనియించినట్టి విజ్ఞానదీపంబు
కరమొప్ప మతియను కరమునం బూని
చేరవంగ హృద్వీథిఁ జొచ్చి శోధించి
అచ్చటినాళంబు లచ్చటిక్రమము
లచ్చటిచోద్యంబు లరసి చూచుచును
చెలువగు దేహపశ్చిమభాగమందు
నిలిచి వీణాదండ నిజమై తనర్చి
యొనర దీర్ఘాకృతియు నొప్పుగ నమరి
తనుతరంబై బిసతంతుచందమున
సురుచిరంబైన సుషుమ్నంబునంటి
కరమర్థితో నూర్ధ్వగమనంబుచేతఁ
జెన్నలరిన మేరుశిఖరిపైఁ జేరి
కన్నుచోటున బయ ల్కలయ భావించి
నొలయ కప్పుడు వెలి చూపులోఁ జూపు
నలరారఁగాఁ జూచి యట రెండు విడచి
మహనీయతరమైన మధ్యలక్ష్యమున
సహజంబుగా నిల్పి సంతసమంది
నెలవుగ నా త్రివేణీసంగమమునఁ
జలన మొందక నిల్పి స్నానంబు చేసి
లాలితజ్ఞప్తి కళామాత్రమైన
లీలనొందెడి యాత్మలింగంబు గాంచి
అర్మిలి దీపింప నర్చింపఁ దలఁచి

పేర్మిగల్గిన చతుష్పథమందుంచి
అమలమౌ తత్త్వమస్యాదివాక్యములు
క్రమముగ మంత్రముల్గా స్మరింపుచును
బ్రణవం బనెడుఘంటపట్టి వాయించి
గణనము చేయక కామాదులనెడు
ఘనవిఘ్నకారిరాక్షససమూహముల
మునుకొని బలుదూరమునం బాఱందోలి
కూర్మితోం బూర్వ మాగురుని కర్పించి
కర్మనిర్మాల్యంబు కడపట ద్రోచి
అలమట శమదమం బనెడుతోయమున
నలరు నర్ఘ్యము పాద్య మాచమనంబు
నలువొప్ప నొసంగి స్నానంబు చేయించి
బలమైన సమదృష్టిభావన యనెడు
పరిశుద్ధసాత్త్వికాంబరము ధరించి
యరుదుగ శక్తిత్రయము నొనంగూర్చి
తనర యజ్ఞోపవీతంబుగ నిచ్చి
యనుపమసద్విద్య యనుగంధ మలంది
తనభూతదయ నక్షతలుగ ధరించి
సునయగుణములను సుకృతవాసనలు
తనరుపుష్పములు సద్భక్తియన్పూజ
మనము రంజిల్ల సమ్మతముగం జేసి
రమణీయమగు నంతరంగచతుష్ట

యము ధూపముగనిల్పి యఖిలేంద్రియాది
ప్రసాదము పేర్మి దీపంబుగ నొసంగి
యమరినజవతత్వ మగుసుధారసము
మునుకొని నైవేద్యముగ సమర్పించి
తనకార నానందతాంబూలమిచ్చి
పరగాత్మప్రత్యయప్రభ సముజ్వలము
నరంగ సువర్ణపుష్పంబుగనిచ్చి
పంచభూతములఁ బ్రపంచమంతయును
పంచార్తులుగ సమర్పణమొప్పఁజేసి
ఆట చిత్తవిశ్రాంతి యనుప్రదక్షిణము
పటుముదంబునఁజేసి బ్రహ్మైక్యమనెడి
ఘననమస్కార ముత్కంఠతోఁజేసి
తనలోనిపరమాత్మ దాఁ జూడఁగాను
చూపురూపుననంటి సొరిదిగనట్టి
చూపురూపైక్యమై సుస్థిరమైన
ఆత్మలింగము తానయ్యె ప్రకాశించు
నాత్మానుభవమునం దలరుచుసాక్షి
మననంబు మఱచియు న్మనుజెందునపుడు
మొనయ జ్ఞాతృజ్ఞానములు జ్ఞేయమందు
సంధమై యవివేకమూర్తి యంతయును
రూఢిగ సచ్చిత్సురూపమైనట్టి
నిర్వాణపదమందు నిండియేకముగ

నిర్వికల్పంబున నిద్దురఁజెంది
తానునై కొంతతాఁ దడవుండి లేచి
మానినీమణి సత్కుమారునింగనియె
జయసర్వభూతాత్మ జయపరమాత్మ
జయచిన్మయాకార జయవేదసార
జయకలుషవిభంగ జయమహాలింగ
జయసత్యసంకల్ప జయనిర్వికల్ప
నీకటాక్షంబున నిర్గుణానంద
ప్రాకటంబుగ నైక్యభావమొందితిని
ఆయాత్మలోపల నఖిలవిశ్వంబు
మాయగనున్నది మైనీడమాడ్కి
నదిసత్యమన్న మహాద్వైతమందు
నుదితస్వదంతర మున్న దేతండ్రి
వ్యావహారికమాత్మ నంగీకరించి
వావిరి రెండని వచియింపవలసె
గురుతరంబుగఁబూజ గొనెడువాఁడెచట
చిరభక్తితోఁబూజ సేయువాఁడెవఁడు
సరవిఁబూజింపఁ బూజాద్రవ్యమేది
అరయఁగ వాఙ్మానసాతీతమగుచు
సొరిదిగ నిన్నుఁ బ్రస్తుతిచేయుటెట్లు
పురుడించుసర్వప్రపూర్ణమా నిన్నుఁ
జెలఁగి యావాహన చేయుటయెట్లు

తలఁప సర్వమున కాధారమౌనీకు
విహితాసనంబు గావించుటయెట్లు
సహితగుణంబును మఱియుండునీకుఁ
దనరార నర్ఘ్యపాద్యములిచ్చు టెట్లు
మొనసి సత్పరిశుద్ధముగ నుండునీకు
నలరార నాచమనాదుల యెట్లు
మలినంబులేక నిర్మలముగ నెప్డు
వెలుఁగుచుండెడు నీకు వేఱతోయమునఁ
జెలువుగ స్నానంబు సేయించుటెట్లు
కొమరొప్ప విశ్వవ్యాపకుఁడవైన నీకు
నమరంగ నొకవస్త్ర మర్పించుటెట్లు
మొనయఁగఁ గులగోత్రములు లేనినీకుఁ
దనర యజ్ఞోపవీతము లిచ్చుటెట్లు
పొలుపొంద నవయవంబులు లేనినీకు
వలనొప్ప భూషణావళిఁ దాల్చుటెట్లు
అనఘ నిర్లిప్తుఁడవై యున్ననీకు
మును గుసుమార్చనంబును జేయుటెట్లు
సలలిత గుణనిరంజకుఁడవౌ నీకు
నెలమిగ ధూపంబు లిచ్చుటయెట్లు
వనజాక్షచంద్రపావకులరూపముల
నొనరెడు దీపంబు నొసఁగుటయెట్లు
పొలుపార నిత్యతృప్తుఁడవైన నీకు

నలరంగ నైవేద్య మర్పించుటెట్లు
మొనసి సదానందమునఁ జొక్కి నీకుఁ
గొనకొని విడెము మక్కువనిచ్చుటెట్లు
మురువగు నాద్యంతములు లేనినీకుఁ
బరువడి మంత్రపుష్పము నిచ్చుటెట్లు
సునిశితస్వప్రకాశుఁడవైననీకు
నొనర నీరాజన మొసఁగుటయెట్లు
అనిశ మనంగుఁడ వౌనీకు భక్తి
మొనసి ప్రదక్షిణమును జేయుటెట్లు
వారక యద్వైత వస్తువౌనీకుఁ
జేరి ప్రణామంబు చేయుటయెట్లు
సారస్వతుల కగోచరమైననిన్ను
ధీరత్వముగ వినుతించుటయెట్లు
పొలుపొంద నిశ్చిత్తముగ నుండునదియె
నెలవుగ నిన్నుధ్యానించుక్రమంబు
ఊరక నిష్క్రియ నుండుచందంబె
భూరిభక్తిని నిన్నుఁ బూజించువిధము
ఘననిశ్చలత్వంబు గల్గియుండినదె
యొనర ప్రదక్షిణం బొనరించుసరణి 390
నలరు సోహంభావ మందునిల్చినదె
చెలఁగి ప్రణామంబు సేయుభావంబు
మొనయు నాత్మజ్ఞానమున నేకనిష్ఠ

నోనరుసంకీర్తన మొనరించురీతి
పరిపూర్ణభావసంపద గల్గెనదియ
పరమైనమంత్రజపంబు సేయుగతి
అలరార నెపుడు కృత్యాకృత్యములను
దెలియక మరచుట దివ్యతపంబు
అంతియకాని మహాబ్రహ్మమందు
వింతగభావంబు వేఱేమిలేదు
మఱియున్న దదియున్నమాడ్కిఁ గన్పట్టు
మఱిపోవ నదిపోవు మాయమాయగనె
అతులితబ్రహ్మమం దాకలంకంబు
సతమౌనె చూడ వసంతకాలాన
నతులితంబుగనుండు నబ్జాప్తకరణి
వితతిప్రకాశింప వింతగనందుఁ
బెదరెడి మఱుమరీచికచూచి జలము
కదలుచున్నది గ్రోలగావలెనంచు
భ్రాంతిచే మృగములు పరువెత్తుకొంచు
నెంతదూరముపోవ నెదురుగజలము
కదలిపోవుచునుండు కైవడిగాను
మదికి దృగ్వ్యాపారమహిమ లోఁదోఁచుఁ
గాని లేదనెడి నిక్కముదోఁచపోదు
గానఁ దద్భ్రాంతి వేఁ గడఁ గనలేక
సుడివడితిరిగించు సుడిగుంతరీతిఁ

గడఁగానరాని యఖండాత్మకాంతి
అతిశయంబునఁదోఁచు నఖిలప్రపంచ
మతిసత్యమై యుండునట్లుండుగనుక
జనులీప్రపంచ మసత్యమటంచు
గనుకంటభావించి కడఁగానలేక
సతతంబు నీప్రపంచము నిత్యమంచు
నెంతకాలంబున్న నెదురుగజలము
గనుపించుచుండును గానియాలేమి
గనుపించు దీకర్మకాండంబు చూడఁ
గావున నీకర్మకాండచేఁ బుట్టి
వోవుచుందురు ముక్తి పొందంగలేక
ఘనతఁసుజ్ఞానకాండను సత్తుఁ
గనినధన్యులకు మోక్షంబుసిద్ధించు
పరగరజ్జువుఫణిపగిది తోల్తఁదగి
యరసిచూచినవెన్క నదిలేనిమాడ్కిఁ
బరమాత్మయందీ ప్రపంచంబుమొదలు
తెఱఁగొప్పుచుండు నీతీరున నెపుడు
పావనసుజ్ఞానపటిమచే దాని
భావించిచూడఁగ భగ్నమైపోవు
ఇట్టిమిథ్యారూప మెసఁగువిశ్వంబు
పట్టుగ నిరతమీ బ్రహ్మంబునందు
నున్నదియనికొంద ఱొనరభాషింతు

రున్న దిసత్త్వైన నున్న దేజగము
తాను దానను దాని తలఁచినంతటను
నేను నేనను వాఁడు నీరసుం బయ్యె
నే నెవ్వఁడో యని నేను భావించి
నేను గా కటు మున్నె నేను దానయ్యె
నేను తా నైక్యమై నిలిచి చూడంగ
నేను దానన రాని నేను నేనైతి
లలి నెంచ సలిలము లవణమై యుండి
సలిలంబులోఁ బడి సలిలమాకరణి
నా బ్రహ్మ మీ జీవుఁ డనిపించి పిదప
నా బ్రహ్మమును బొంది యనయుఁ దానయ్యె
మొనసి పర బ్రహ్మమును నేను గంటి
నను మాట లే భ్రాంతి యదియెట్టులనినఁ
దన ముఖం బెవఁడైన దర్పణమందుఁ
గని దర్పణము దీసి కడ నుంచినప్పు
డును దాను దర్పణమును జూచుచున్న
తన ప్రతిబింబంబు తనలోనఁ గలయు
నలరంగఁ బరమాత్ముఁ డా బుద్ధియందుఁ
జెలువొంద బ్రతిఫలించిన తన్వు దాను
కనుచున్న తఱి బుద్ధి గరిగిపోవగునె
తన ప్రతిబింబమై తనమాడ్కి నుండు
జీవుండు తనయందుఁ జెందుటకాని

జీవుండు తన్నుఁజూచిన నెందుఁగలఁడు
ముఖదర్పణంబులో మొనసిబింబంబు
ముఖము తాననిజూచి ముదమందుఁగాని
ముఖముకై వడి నద్దమునఁ గానఁబడును
ముఖముసత్యంబైన ముఖము గన్గొనునె?
అలబుద్ధిచూపునా యభవుండటంచు
పలికినజడమది భావింప లేదు

గనులద్దమునుజూచుఁ గానియద్దంబు
కనులఁజూచుటలేదుగద పరికింప
నెలమినద్దములేక యీక్షణయుగము
వెలయఁగఁ దనుదాను వీక్షింపఁగలదె? 430
కనుదోయిఁ దనుదాను గనిసంతసింప
దనరనద్దంబు సాధనముగనుండు
నారీతిపరమాత్ముఁ డాత్మప్రకాశ
మారూఢిఁగాఁ జూడ నమరుచు బుద్ధి
అలరారసాధనమైయుండుఁగాని
యలరుభావాతీతమైన బ్రహ్మమును
గనెడుసాధనమెందుఁ గలదెన్నటికిని
గనుచుండునదె సాక్షిగాసంతసంబు
పరిపూర్ణతరముగ బ్రహ్మైక్యమునకు
సరవిగనొకడిక్కు చను లేలయొలమి
ఆలయనవిద్యాదు లనెడునుసాధు

లలరారనశియించు నాక్షణమందె
యుండెడుచేతనే యుండుపూర్ణముగ
నుండెడుబ్రహ్మము దూరకేకలయు
సరవిమైనుండును సాదృశ్యమొకటి
వెలువుగనీకునే విన్నవించెదను
ఘటముభిన్నంబైన ఘటపటాకాశ
మటగగనంబున మఱియుండుఁగలసి
ఆమఠంబడఁగిన నామఠాకాశ
మూమఠాకాశము నందుండిగలయు
నారీతిగానట్టు లైనపిండాండ
కారణవిద్య దగ్ధంబయిపోవు
సొరిదిగాకుండిన చోటనయుండి
సరగునజీవుఁ డీశ్వరునిలోఁగలయు
నారీతిగా దివ్యమగుశుభకాండ
కారణమగుమాయ క్రమమదెముందె
కప్పురంబునుగాల్పఁ గడపటదాను
నుప్పరంబున పోవుచుండినరీతి
అలవిద్యతుదకు మహాబ్రహ్మమంది
వెలిఁగిలయంబొంది వేఱటాలేక
గానగు నావిద్య గల్గినయపుడ
పూనిప్రపంచబుద్ధ్యుద మొందులేదు
అంతట యిదిమిథ్య యనరాని యొఱుక

వింతయొక్కటి లేక వెల్గుచునుండు
నటువంటి బ్రహ్మమేనైతి కలంక
మెటులైన జనియింప దిది నిశ్చయంబు
బట్టబైటను మోక్షపదమిట్లుదనరు
నెట్టులం గనుగొందు శ్రీ బ్రహ్మవిద్య
అప్పుడా కపిలాఖ్యుఁ డా దేవహూతి
నొప్పుగఁ గన్గొని యొగి నిట్టులనియె
జననిరో బహుజన్మసంస్కారమహిమ
ఘనతరమైయుండె గనుక శీఘ్రముగ
పరమనిర్గుణపర బ్రహ్మైక్యభావ
మరుదుగఁ బొందితి వంతియ చాల
నందఱకిదిలభ్యమైన ప్రపంచ
మెందుండునటమీఁద నెసలారతల్లి
అనువుగ నెప్పుడున్న యది లేనిదంచు
నెనకలరీతి లేనిది యున్నదంచు
బలముగ భావించు ప్రాకృతజనము
వలన విశ్వంబట్లు వర్తింపుచుండు
నొనరంగ వారు లేకుండిన మాయ
కునికి యెక్కడ లేక యూరకపోవు
దానికియుక్త మాత్మజ్ఞానవిద్య
గానతద్విద్య నిక్కము గుప్త మగుచు
వరపతివ్రతరీతి వర్తింపుచుండు

కర మొప్పుచుంగర్త కాండాదు లెల్ల
సామాన్యగణికాళి సరణినటించు
కామయుక్తులకుభోగముల నొసంగు
ఆభోగములరోసి నటువంటిఘనుల
చేభగ్నమగుదాని చిత్రమంతయును
అటమీఁదఁదానాత్మ ననెడునిశ్చయము
ఇటవుగఁ గల్గుసందేహంబు తలఁగు
నంతట పరిపూర్ణమై తానువెల్గు
నింతంతకీకర్త మెఱుఁగంగ రాదు
సులభంబుగల్గునీ సుజ్ఞానవిద్య
సులభకాశివ్యవిస్ఫురణ మెట్లనిన
నేను నేనని యుండి నిండిన వెలుక
నేననిసులభమా నెఱిఁగిహంకృతిని
నేననఁగరినమా నిశ్చయమందుఁ
గాన నీబంధమోక్షంబులు రెండు
వలనొప్పఁగలవని వచియింపవలసె
నలకంటఁగని నిశ్చయంబుభావించి
ఆబంధమోక్షంబు లభ్రముల్గాని
యాబంధమోక్షంబు లాత్మకెక్కడివి
నిత్యముక్తుఁడాత్మ నిర్గుణుండనెడి
సత్యమూహించిన సంకల్పమేది
ప్రాకటముగనిట్టి భావనిశ్చయము

నీకులభ్యంబయ్యె నెఱిఁగన్న తల్లి
ఇరువుగమఱియు నింకెన్ని చెప్పినను
నిరుపమానందమా నిశ్చలమొకటి
పరగనీనిశ్చయ భావంబుచేత
నరయకపరమాత్మ నంచుభావించు
భానుప్రకాశమంబరమెల్ల నిండి
పూనియుండియును సద్భారికాంతియొగి
స్ఫుటముగఁగనరాక భూవృక్షశైల
ఘటపటాద్యాకార ఘనయావెలుంగు
సరణిఁబరాత్ముఁడాసనమునఁనుండి
కరణాదులందుం బ్రాకాశించుచుండు
సంతతం బీరహస్యముభావమందుఁ
జింతింపుచుండు సుస్థిరముగ జనని
ఇలభానుఁడస్తాద్రి కేగినవేళ
కళలఁపెల్లుఁ దక్కకజాలమెల్ల
అమరనాతనియందు ననువొందుమాడ్కి
నమనస్కమున నడఁగావిశ్వమెల్ల
గనుక యీయమనస్క ఘనుతరాభ్యాస
మున నీవు పరిపూర్ణముగ నిండియుండు
మానసమున వేంకమాంబికరచిత
మైననట్టి రాజయోగామృతసార

తృతీయప్రకరణము.

మందెన్నఁగాఁ దృతీయప్రకరణము
పొందుగఁ దటికుండపురిధాముఁ డైన
వీరనృసింహుఁడు వెలయఁగైకొనియె
ధారుణి నాచంద్రతారార్కముగను.

రాజయోగసారము తృతీయప్రకరణము
సంపూర్ణము.

ఆంధ్ర గ్రంథములు.

పద్యకావ్యము.

	ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి ...	1	4
అడవిమల్లెలు, ఎనమండ్ర నారాయణమూర్తిగారిది	0	8
అధ్యాత్మరామాయణము, క్రొత్తకూర్పు ...	1	8
అనంతునిఛందము, ఛందోదర్పణము ...	0	14
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము	0	8
అప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారి విమర్శతో నున్నది ...	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతము)	0	4
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాసముతో మేలుకాగితములమీఁద చక్కఁగ నరల ముద్రింపబడినది. ...	3	0
ఆంజనేయదండకము, హనుమద్దండకము ...	0	2
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇది వఱకు ముద్రితమైనప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది ...	5	8
డిటో అత్యుత్తమప్రతి, రెండుసంపుటములు	7	8
డిటో 3 సంపుటములు ...	9	0
ఆంధ్రభాషాభూషణము ...	0	2
ఆంధ్రభాషార్ణవము, అట్టబైండు ...	0	12
,, కాలికోబైండు ...	1	2

శ్రీమదాంధ్రభారతము-పద్యకావ్యము:—

అనేకవ్రాతప్రతుల సహాయమున చిరకాలమునుండి సంపూర్ణ పరిశ్రమముతోఁ బరిష్కరింపఁబడినది. మేలుకాగితములపై స్ఫుటముగ అచ్చొత్తించి మంచి కాలికోబైండు చేయఁబడియున్నది.

7 సంపుటముల ప్రతి	...	14	0
3 సంపుటముల ప్రతి	...	13	0
ఆది సభాపర్వములుగల సంపుటము	...	2	0
ఆరణ్యపర్వము ,,	...	2	0
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు ,,	...	2	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము	...	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	5	8
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...	3	12
శాంతిసప్తము ,,	...	3	12
ఆదిపర్వముమాత్రము, పెద్దచ్చు, చిన్నసైజు		1	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిది	...	0	8
ఆనందరంగరాట్ఛందము, కాలికోబైండు	...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్యస్మృతితీర్థ జనమంచి శేషాద్రిశర్మకృతము, 3 సంపుటములు	...	12	0
డిటో 7 సంపుటములు	...	14	0
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు-టీకానుక్రమణికాసహితము, కాలికో		1	0

ప్రతి 1-కి	రూ.	అ.
ఆంధ్రచంద్రాలోకము, సటీక ...	0	8
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు, గిల్టుబైండు ...	2	0
ఉత్తరహరివంశము, నాచన సోమనాథకృతము	1	8
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవిది...	0	6
కవికర్ణరసాయనము (మాంధాతచరిత్ర) కాలికో	1	8
కళాపూర్ణోదయము, దళసరికాగితములు ...	2	4
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు ...	1	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	0	4
డిటో గట్టుప్రభుకృతము ...	0	6
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము	0	8
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు ...	0	6
గద్యపద్యసంగ్రహము ...	0	10
గరుడాచలము, యక్షగానము, పెద్దచ్చు ...	0	2
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలి సొంపు; పీఠిక అతివిపులము ...	7	8
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు, ప్రథమభాగము	1	4
డిటో రెండవభాగము, సాధారణప్రతి...	1	6
డిటో మేలుప్రతి, గ్లేజు కాగితములది ...	1	10
తెనుఁగుసమస్యలు ...	0	2
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము	1	2
దశావతారచరిత్ర, నూతనముద్రితము ...	2	0
దసరాపద్యములు ...	0	2

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.